

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు , బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అంధకారమే : బండారి లక్ష్మారెడ్డి



వివరాలు 8లో

మల్లారెడ్డి మేకపోతు గాంభీర్యం



- పైకి గద్గద స్వరం.. లోలోపల ఓటమి భయం
- క్రమక్రమంగా కారు దిగుతున్న స్థానిక నేతలు
- నిరాశలో బీఆర్ఎస్ మేడ్చల్ క్యాడర్

వివరాలు 7లో

కంటోన్మెంట్‌లో బీజేపీని భూస్థాపితం చేయండి

- కంటోన్మెంట్ రోడ్డు షోలో మంత్రి కేటీఆర్
- లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-కంటోన్మెంట్

జరగబోయే ఎలక్షన్లలో భాగంగా మంగళవారం కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా మంత్రి కేటీఆర్ మంగళవారం రాత్రి కంటోన్మెంట్‌లో రోడ్‌షో నిర్వహించారు. అన్నానగర్, పీకేట్ తదితర ప్రాంతాలలో రోడ్డుషోని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ డివిజన్‌లో పరిధిలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ లాస్య నందితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. కంటోన్మెంట్ అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించాలని, కంటోన్మెంట్ పరిధిలోని భూములకు బదులు ఇతర చోట భూములిస్తామంటే కేంద్రంలోని బీజేపీ సర్కారు ఒప్పుకోవడం లేదని ఆయన మిగతాది 2లో

మార్పును కోరుకుంటున్న ప్రజలు



ఎర్రజెండా కోసం ఎదురు చూపులు..
సీపీఐ (ఎం) ముషీరాబాద్ అభ్యర్థి దశరథ

నవతెలంగాణ- ముషీరాబాద్

ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎర్రజెండా గెలుపుకు ఎదురుచూస్తున్నారని సీపీఐ (ఎం) ముషీరాబాద్ అభ్యర్థి దశరథ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని పలుబస్తీల్లో ఇంటింటికి తిరుగుతూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి దశరథ్ మాట్లాడుతూ. నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో సమస్యలు తీష్ట వేశాయన్నారు. ఇంటింటికి వెళ్లి అడిగి సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలను రాసుకొని గెలిచిన గెలిచిన గెలవ కున్న కచ్చితంగా ఈ సమస్యలు పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నిరంతరం కృషి చేస్తుంది అని తెలిపారు. నియోజకవర్గంలో నాలాలపై పైకప్పు లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు ఇండ్లలో నీరు చేరుతుందని ప్రజలు తెలిపారు అన్నారు. ఎక్కడపడితే అక్కడ డ్రైనేజీ పొంగి రోడ్లపై ప్రవహిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం)కి ఓటు వేసి గెలిపిస్తే నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభ్యర్థితో పాటు నాయకులు అరుణ జ్యోతి, ఏ.పద్మ శ్రీరాములు, అజయ్ బాబు, అజీష్ పాషా, లావణ్య, రాజేందర్ లక్ష్మి, రజియా బేగం, రామాంజనేయులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్
- కలెక్టరేట్‌లో ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లపై రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన
- జిల్లాఎన్నికల సిబ్బందికి సూచనలు,
- మేడ్చల్-మల్కాజిగిరి ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

వివరాలు 2లో



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వంద శాతం జరిగేలా చర్యలు



- జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఉద్యోగులకు జారీచేసిన పోస్టల్ బ్యాలెట్స్ ఓటింగ్ 100 శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మిగతాది 2లో

నేను స్థానికుడిని భారీ మెజార్టీతో గెలిపించండి

కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్



7లో...

డిల్లీ నాయకుల మాటలను నమ్మొద్దు

మళ్ళీ గోస..పడొద్దు..

- సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్



డిల్లీ నుండి వచ్చే నాయకుల మాటలను నమ్మొద్దని..మళ్ళీ గోస పడొద్దని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. సనత్‌నగర్‌లోని బతుకమ్మ చౌరస్తాలో కర్ణాకర్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డిల ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వంలో సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకు న్నామని చెప్పారు.

4 లో...

నవతెలంగాణ-బేగంపేట

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | నవంబర్ 22 2023 | www.navatelangana.com

ఫోటో జర్నలిస్ట్ గోపాల్‌పై దాడి చేసిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

విధి నిర్వహణలో ఉన్న ఫోటో జర్నలిస్ట్ నగర గోపాల్ పై దాడిచేసిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు అను మళ్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోటో జర్నలిస్టనగర గోపాల్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. స్వల్ప వివాదం కారణంగా మహేష్ గౌడ్ అనే వ్యక్తి కర్రతో తలపై కొట్టడం వల్ల తీవ్ర గాయాలై ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నగరగోపాల్‌ను సహచర ఫోటో జర్నలిస్టులతో కలిసివారు పరామర్శించారు.స్థానిక పోలీసులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నగర గోపాల్‌పై దాడి చేసిన మహేష్ గౌడ్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపాలని వారు డిమాండ్ చేశారు. రిపోర్టర్‌ల ముసుగులో రౌడీల్లా ప్రవర్తిస్తూ విధి నిర్వ హణలో ఉన్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్‌ను కోరారు.

చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై హర్షం

- **జైభారత్ నేషనల్ పార్టీ జాతీయ అధ్యక్షులు గోరకపూడి చిన్నయ్యదొర**



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

స్కిల్ డవలప్‌మెంట్ కేసులో సీఐడీ వాదనలకు ఆధారాలు లేకపోవడంతో ఏపీ రాష్ట్ర హైకోర్టు టీడీపీ అధినేత నారా చంద్ర బాబునాయుడికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపై జై భారత్ నేషనల్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కౌన్సిలర్స్ ఛాంబర్స్ మాజీ ఛైర్మెన్ గోరకపూడి చిన్నయ్య దొర హర్షం వ్యక్తం చేశారు. ఏలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబుపై కేసులు పెట్టడం దారుణమని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని, సుప్రీం కోర్టులో వేసిన కేసు త్వరలోనే కొట్టివేయబడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాటాడుతూ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం వల్లనే నేడు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, టి.హరీష్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఎంపి సంతోష్‌కుమార్, వారి బంధువర్గం రాజకీయ పదవు లు అనుభవిస్తూ కుటుంబ పాలనను కొనసాగిస్తూ రాష్ట్ర సంపదను దోచుకుతింటున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- మేడ్చల్-మల్కాజిగిరి ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు జిల్లాలో మొదటి విడత ర్యాండమైజేష్ ప్రక్రియను జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రజాప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామని, జిల్లాకు కేటాయించిన అదనపు బ్యాలెట్ యూనిట్ల పరిశీలన సైతం పూర్తయిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లాలోని గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మల్కాజిగిరి, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గాలకు అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అవసరం కాగా, అందులో మల్కాజిగిరి నియోజకవర్గానికి 1,096 బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు 23 చొప్పున, ఉప్పల్ నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు 1,060, కంట్రోల్ యూనిట్లు 15 కేటాయించి ర్యాండమైజేషన్ ప్రక్రియను సైతం పూర్తి చేసినట్టు వివరించారు.

బ్యాలెట్ యూనిట్ల, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ల పరిశీలన

కలెక్టరేట్‌లోని అదనపు బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ప్రత్యేకంగా పరిశీలించారు. జిల్లాకు వచ్చిన అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ పరిశీలన పూర్తయిందని తెలిపారు. జిల్లాలో శాసనసభ ఎన్నికల దష్ట్యా వినియోగించే బ్యాలెట్ యూనిట్లను, వీవీ ప్యాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అక్కడ ఉన్న సిబ్బందికి అవసరమైన పలు సూచనలు చేశారు. రాజకీయ పార్టీల నాయకులకు అన్ని వివరాలను స్పష్టంగా తెలియజెప్పారు.

కమ్యూనిస్టు పార్టీలే ప్రజలకు నిజమైన మిత్రులు

- **గాంధీనగర్‌లో సీపీఎం అభ్యర్థి ఎం.దశరథ్ పాదయాత్రకు విశేష స్పందన**



నవతెలంగాణ-సీటీబ్యూరో

ముషీరాబాద్ నియోజకవర్గ సీపీఎం పార్టీ అభ్యర్థి ఎందశరథ్ మంగళవారం గాంధీ నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ప్రజలలో విశేష స్పందన లభిస్తోందని పార్టీ నగర కమిటీ సభ్యులు కె.నాగలక్ష్మి,నరేష్‌లు తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ గత అనేక సంవ త్సరాల నుండి సీపీఎం పార్టీ అనేక ప్రజా సమస్యలపై కృషి చేస్తోందన్నారు. అదే విధంగా గాంధీనగర్ ప్రజలు పార్టీ పట్ల ఎంతో ఆదరణ చచూపుతున్నారు. గాంధీ నగర్ లోని ధోబీ ఘాట్ వద్ద నాలాకు ప్రహరీ గోడ నిర్మించే వరకూ పార్టీ కృషి చేసిందనీ, ఈ ఏరియాలోని రోడ్లు, డ్రెయినేజ్ సమస్యలపై నిరంతరం కృషి చేయడమే కాక పేద ప్రజలకు ఇండ్ల ఇండ్ల పట్టాలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేసిందన్నారు. మునిసిపల్ కార్మికులను, ఆశా, అంగన్వాడీ కార్మికులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసింది. కమ్యూనిస్టు పార్టీలే ప్రజలకు నిజమైన మిత్రులని పలువురు సీనియర్లు పార్టీని కొనియాడారు. దశరథ్ లాంటి వ్యక్తులు పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు అను నిత్యం అందుబాటులో ఉండి పని చేస్తున్నారని, తమ నియోజకవర్గ ఎంఎల్ఏ ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ కానరాడని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ పాదయాత్రలో అభ్యర్థి దశరద్‌తో పాటు కార్యకర్తలు కృష్ణస్వామి, సతీశ్, విజయ్ కుమార్, మోహన్, మారన్న, అరుణ్, కళ్యాణ్, పుల్లారావు, జగరాజు, వరలక్ష్మీ, షబాన, పలువురు ప్రజానాట్య మండలి కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బీజేపీని భూస్థాపితం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు. కంటోన్మెంట్ ప్రజల బాగోగులను పట్టించుకోని బీజేపీని చిత్తుగా ఓడించాలని డిపాజిట్ కూడా దక్కకుండా చేయాలన్నారు. కేంద్రం మెడలు వంచి, బీ2 భూములకు పట్టాలిప్పించే సత్తా కేసీఆర్‌కే ఉందని, కంటోన్మెంట్ ప్రజ లకు ఉచితంగా మంచి నీళు ఇస్తున్నామని, అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తు న్నామన్నారు. మోదీ అన్ని ధరలు పెంచి, పిరమైన ప్రధానిగా మారారని, అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ తో తెలంగాణకు ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న వివాదరహితమైన నాయకుడని.. అలాంటి నాయకుడి కుమార్తె లాస్యనందితపై బీజేపీ నేతలు బురదజల్లుతున్నారని మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దిక్కుమాలిన వీడియోలతో దుష్ప్రచారం చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ప్రజల ముందుకు వస్తున్న ఆడ బిడ్డపై... లేనిపోని అభాండాలు వేస్తున్న బీజేపీని బొందపెట్టాలని పిలుపునిచ్చారు. మంత్రి కేటీఆర్‌తో పాట ప్రచారరథం పై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత మాజీ ఉపాధ్యక్షుడు జక్కు మహేశ్వర్‌రెడ్డి ఉండి జనాలకు అభివాదం చేశారు. ఈ రోడ్ షోలో సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్, బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్య శ్రీ శ్యాంకుమార్, లోకనాథం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, తో పాటు సీనియర్ నేతలు పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వంద శాతం జరిగేలా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం సనత్ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, అంబర్పేట్, సికింద్రాబాద్, ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోని ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగినన్ని కౌంటర్లు , అదనపు కంపార్ట్మెంట్ లు ఏర్పాటుచేసి ఓ టింగును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఓటింగ్ కు వచ్చేవారికి సహకరించి వారికి తగిన సూచనలు చేసి సక్రమంగా ఓటు వేసేట్లు చూడాలని కలెక్టర్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్స్ ఒకే నియోజకవర్గానికి సంబంధించిన వారు గాక వేరువేరు నియోజకవర్గాలకు చెందినవారు ఓటింగ్ వస్తారని, అధికారులు ముందు రోజే ఏ ఏ నియోజకవర్గాల వారు ఉన్నా రో విభజించుకొని దానికి తగిన విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేరే నియోజకవర్గాలకు చెందిన ఓట్లను జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలనన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో భాగంగా 80 ఏండ్లు పైబడిన వారికి వారి ఇంటి వద్ద ఓటు వేసే విధంగా ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన హెూం వోట్ పద్ధతిలో భాగంగా కలెక్టర్ సమక్షంలో అంబర్పేట్ నియోజకవర్గానికి చెందిన ఓటర్ ఇంటికి వెళ్లి అధికారులు ఆమె చేత ఓటు వేయించారు. ఇంటికి వెళ్లి ఓటు వేయించేటప్పుడు అన్ని నియమ నిబంధనలు పాటించాలనన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన రాండమైజేషన్, కమిష నింగ్, మైక్రో అబ్జర్వర్ల ట్రైనింగ్ త్వరగా పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ పుకార్లను నమ్మొద్దు

▶ సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

సనత్ నగర్‌లోని 7 టెంపుల్స్‌ను ఉదయం సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బేగంపేట్ పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నీలిమకి ప్రజలు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. కోట నీలిమ మాట్లాడుతు.. బీఆర్ఎస్ రాజ్యంలో మొత్తం రౌడీయిజం నడుస్తుందన్నారు. తను సనత్ నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుంటే, తాను లోకాల్ కాదని పుకార్లు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఆరోపణలు నిజంకాదన్నారు. గత 50 ఏళ్ల గా కాంగ్రెస్ పార్టీ తోనే ఉన్న మా కుంటుంబాన్ని నాన్ లోకల్ అని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ గుండాలకి కోట నీలిమ సవాల్ విసిరారు. 30న జరగనున్న ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని తనకు ఒక్క అవకాశం ఇస్తే అవినీతి రహిత పాలన అందిస్తూ.. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూసుకుంటానని హామీ ఇచ్చారు.

మాయ మాటలను నమ్మొద్దు.. మళ్ళీ గోస పడొద్దు..

▶ సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ఢీల్లీ నుండి వచ్చే నాయకుల మాటలను నమ్మొద్దని.. మళ్ళీ గోస పడొద్దని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. సోమవారం సనత్ నగర్‌లోని బతుకమ్మ చౌరస్తాలో కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఫలారం బండి మధు ముదిరాజ్, టీఎస్ఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షులు రాయికోడ్ శివకుమార్, నాయిని రవిరాజ్‌ల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి మంత్రి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పై అర్జున్ గౌడ్, కొండల గౌడ్‌ల ఆధ్వర్యంలో రూపొందించిన పాటను తిలకించి సీడీని ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సనత్ నగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసుకున్నామని తెలిపారు. అన్ని రోడ్లను అభివృద్ధి చేసుకోవడంతో పాటు ఎక్కడా లీకేజీలు లేకుండా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసుకున్నాం. జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటి వరకు 70 వేల మందికి ఇండ్లను పంపిణీ చేశామని, 30 వేల ఇండ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మరో లక్ష ఇండ్లను నిర్మిస్తామని సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో ప్రకటించారని తెలిపారు. ఇంకా రానివారు అధైర్య పడొద్దని, మళ్ళీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, అందరికి అందుతాయని హామీ ఇచ్చారు. ఢీల్లీ నుండి వచ్చే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకుల మాటలను నమ్మొద్దన్నారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ నాయకుల హామీలను నమ్మొద్దని, మరోసారి మోసపోవద్దన్నారు. మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, నాయకులు సరాఫ్ సంతోష్, రమేష్ గౌడ్, రాజేష్, సురేష్ గౌడ్, గోపిలాల్ చౌహాన్, సురేందర్ సింగ్, ప్రవీణ్, నాగమణి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయం

నవతెలంగాణ-బేగంపేట్

సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రాత్రి ఎస్ఆర్ నగర్ సీనియర్ సిటీజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో సీనియర్ సిటీజన్స్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసుకొని నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, కౌన్సిల్ అధ్యక్షులు మానిక్ రావు, సభ్యులు సహదేవ్ గౌడ్, పార్థసారథి, లింగమయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేశాం

▶ నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలిపాం : బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ ప్రజల సమస్యల పరిష్కారానికై పూర్తి అవగాహనతో ప్రణాళికాబద్ధంగా, వ్యూహాత్మకంగా వ్యవహరించామని, ఫలితంగా పదేళ్ళ వ్యవధిలోనే ఎన్నో సమస్యలు పరిష్కరమైయ్యాని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార ంలో భాగంగా సీతాఫలమండీ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ సామల హేమతో కలిసి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, టీఆర్‌టీ క్వార్టర్స్‌లో ఉప్పలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి పాదయాత్రను నిర్వహించారు. సీతాఫలమండీ ప్రాంతం రూపాన్ని మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. సీతాఫలమండీలో జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి రూ.30 కోట్లతో కొత్త భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవన నిర్మాణం పనులు ప్రారం భించామని, సెట్విన్ కేంద్రం ఏర్పాటుతో శిక్షణ, స్వయం ఉపాధికి బాటలు వేశామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి సికింద్రాబాద్ పరిధిలో అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సితాఫలమండీ, బౌద్ధనగర్ డివిజనల పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలు, ఇతరత్రా కేంద్రాల్లో కలిపి సుమారు 180 పవర్ బోరింగ్‌లను ఏర్పాటు చేసామని తెలిపారు. అన్ని రంగాల్లో సికింద్రాబాద్‌ను అగ్రస్థానంలో నిలిపామని అధిక మెజారిటీతో హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నామని తెలిపారు. సీతాఫలమండీలోని తమ కార్యాలయం రోజు ప్రజలకు సేవలు అందించేలా జాగ్రత్తలు తీసుకొన్నామని, తాము సైతం నిత్యం కార్యాలయంలో అందుబాటులో ఉన్నామని తెలిపారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ సామల హేమ, నాయకులు పాల్గొన్నారు. ఎరుకల బస్తీ, టీ ఆర్ టీ క్వార్టర్స్, బీదల బస్తీ, సితాఫలమండీ, ప్రాంతాల్లో పర్యటించారు.

పద్మారావుకు గౌడ్ సంఘం మద్దతు



నవ తెలంగాణ- ఓయూ

డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్‌కు సికింద్రాబాద్ నియోజకవర్గ గౌడ్ సంఘం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు తమ కార్యవర్గ సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని సంఘం అధ్యకుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పద్మారావు గౌడ్‌ను మంగళవారం కలిసి అందించారు. సికింద్రాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కాలజీ, డిగ్రీ కాలేజీ ఏర్పాటు వంటి వివిధ చర్యల ద్వారా పేద, మధ్య తరగతుల వారు, బీసీ కులస్తులు విద్యాభ్యాసం చేసే అవకాశాన్ని పద్మారావు గౌడ్ కల్పించారని, ప్రజల కష్ట సుఖాల్లో భాగస్వామ్యమవుతూ నిరంతరం అందుబాటులో ఉంటున్నందునే ఆయనకు మద్దతు తెలుపుతున్నామని స్పష్టం చేశారు. సంఘం నేతలు గంగాపురం ఆంజనేయులు గౌడ్, దుబ్బాక రాజేశ్వర్ గౌడ్, లింగం గౌడ్, నర్సయ్య గౌడ్, సురేష్ గౌడ్, కుమార స్వామి, మానస, రేణుక, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వారికి పద్మారావు గౌడ్ కృత్ఞతలు తెలిపారు.

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

▶ ఏఐసీసీ మైనార్టీ చైర్మెన్, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి



నవ తెలంగాణ- ఓయూ

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట ఇస్తుందని ఏఐసీసీ మైనార్టీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి అన్నారు. బౌద్ధ నగర్ డివిజన్ లోని కౌసర్ మజీద్ ప్రాంతంలో రాత్రి మైనార్టీ సోదరుల సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు అనివార్యమన్నారు. భారాస ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4 వేల కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర చేశారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు రేపు దేశ రాజకీయాలను మలుపు తిప్పాలన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆదం కుటుంబానికి మంచి పేరుందన్నారు. ఆదం సంతోష్ కుమార్ గెలుపునకు ప్రతి ఒక్క మైనార్టీ సోదరులు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ బీజేపీ ఒక్కటేన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిర్వీర్యం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన కుమార్, ముస్తక్ మాలిక్, మస్కాటి సాబ్, అబ్బు బాయ్, గులాం, గౌస్, షకీల్ ఖాన్, వహిద్, జమిలాబేగం,స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు మైనార్టీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఎండీఎస్ సంపూర్ణ మద్దతు

▶ ఎండీఎస్ అధ్యక్షుడు మదిరి నర్సింగ్‌రావు



నవతెలంగాణ-బంజారా హిల్స్

వర్గీకరణ పేరుతో ఎలక్షన్లు వచ్చిన ప్రతీ సారి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న బీజేపీని, మాదిగల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాదిగ దండోరా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మదిరి నర్సింగ్‌రావు మాదిగ అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని దండోరా సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని మాదిగలంతా ఒక్కతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ దళిత బంధు పేరుతో మాదిగలను నిలువునా మోసం చేసిందని వారి కార్యకర్తలకు మాత్రమే దళిత బంధు ఇచ్చి అర్హులైన వారికి మొండిచెయ్యి చూ పారని విమర్శించారు. మరోవైపు 100మందికి దళిత బంధు ఇస్తే అందులో 10 మంది కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు లేరని ఇదెక్కడి అన్యాయయమని ఆయన ప్రశ్నించారు. బీజేపీ ఎన్నికలు వచ్చిన ప్రతీసారి ఓట్ల కోసం వర్గీకరణ అంశాన్ని పైకి తీసుకొచ్చి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి విజయలక్ష్మి, ఇంజం సాంబయ్య, ఎం. నర్సింహ, జశ్వంత్, సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఓయు

హబ్సిగూడ డివిజన్‌కు చెందిన కే.మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి యువత కేసీఆర్ చేసిన అభివృద్ధిని, అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై, బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోని చూసి హర్షం వ్యక్తం చేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే తెలంగాణ అభివృద్ధి చెందుతుం దని బలంగా నమ్మి ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరారు. బండారి లక్ష్మారెడ్డికి తమ పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మా రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, వారందరికీ గులాబీ కండు వాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
4
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

▶ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

షేక్‌పేట డివిజన్‌లో షేక్‌పేటలో కుల సంఘాల నాయకులతో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కలవడం జరిగింది. ఇందులో భాగంగా హరిజన సంఘం సభ్యులని కలిసి వారి సమస్యలు తెలుసుకొని, మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో గెలిచేది బీఆర్ఎస్సేని, ఎన్నికలు ఫలితాలు రాగానే వెంటనే సమస్యలను పరిష్క రిస్తానని హామీ ఇచ్చారు. ముధిరాజ్ సంఘం సబ్యులు అందరు మాగంటి గోపీనాథ్‌కి పూర్తి మద్దతు తెలుపుతు, 30న కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలుపించుకుంటామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంగమం అధ్యక్షులు సధానంద్, కార్యదర్శి చంద్రశేఖర్, జంగయ్య, బలరాం, లక్ష్మణ్ డివిజన్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి షకీల్ అహ్మద్, సయ్యద్ సజ్జాద్ ,రాజు, వేణు, రాజ్‌కుమార్, లక్ష్మణ్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఓటర్లకు గాలం..

▶ సభలు, సమావేశాలు, ప్రచారం, రోడ్డు షో అన్నింటిలో మహిళలే..
▶ అభ్యర్థుల తలరాతలు మార్చేది మహిళ సంఘాలేనా ?



నవ తెలంగాణ-ఓయూ

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జోరుగా ప్రచారం సాగుతోన్న విషయం తెల్సిందే. దీనితో అభ్యర్థులు పాదయాత్రలు, ప్రచారం చేస్తున్న ఓటర్లకు చేరువైయ్యేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

మహిళ సంఘాల ప్రతినిధులకు భలే గిరాకీ..

ప్రచారంలోను వీరే అన్నిప్రాంతాల్లో, అన్ని పార్టీల అభ్యర్థులు గెలుపు కోసం ప్రధానంగా బస్తీలు, కాలనీలు, మురికివాడలు, స్లామ్స్‌పై దృష్టి సారిస్తున్నారు. అక్కడ ముఖ్యంగా మహిళలు సంఘాలు, సమాభావన సంఘాలు లీడర్స్‌ను వారి వెంట ఉన్న మహిళ ఓట్ల కోసం వారిని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. దానిలో భాగంగా మహిళ లీడర్స్‌కు తాయిలాలు ఇస్తూ నిత్యం వారితో ఫోన్స్ ద్వారా టచ్‌లో ఉంటున్నారు. క్రింది స్థాయి పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. ఇక వీరి సంఖ్య ఆధారంగా ముందే ప్యాకేజీలు మాట్లాడుతూ వారి ఓట్ల కోసం కుస్తీలు పడుతున్నారు. మరొక వైపు ప్రచారంలో అధిక సంఖ్యలో మహిళే పాల్గొంటున్నారు.

జనరల్ ఓట్లకు గాలం, ముందే హామీలు, తాయిలాలు

కాలనీలు, మురికి వాడలు, స్లామ్స్‌లాలో మహిళ సంఘాల మహిళ నేతలు కూడా వివిధ పార్టీల ప్రచారానికి, ర్యాలీలు, సభ్యులకు, సమావేశాలకు, రోడ్డు షోలకు తమ కింద ఉండే మహిళలను ఫిక్స్ ఏమౌంట్ మాట్లాడుకొని మహిళలను తీసుకుపోతున్నారు. ప్రధానంగా స్లాక్స్, మురికివాడలు, కాలనీల్లో మహిళాలు భారీగా తరలివెళుతున్నారు. అభ్యర్థులు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో వీరిని తీసుకు వెళ్లిన మహిళ లీడర్స్, అభ్యర్థుల చుట్టు తిరుగుతున్నారు.

26న వనభోజనాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - కూకట్‌పల్లి

కూకట్ పల్లి, తులసినగర్ ఆల్విన్ కాలనీలో మంగళవారం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో 26న ఉదయం నిర్వహిస్తున్న కార్తీక మాస వనభోజనం మహోత్సవం పోస్టర్ లాంచింగ్, కార్యక్రమాల ఏర్పాట్ల గురించి, జన సమీకరణ గురించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జీఆర్ఏటీ ప్రధాన కార్యదర్శి రాఘవ, సభ్యులు, ఎస్‌వీ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎల్.జయన్న, డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ టూరిజం ,వెంకట స్వామి రెడ్డి, సుదాకర్ రెడ్డి, హరినాథ్ , ఉత్తమ్ రెడ్డి, రాయల్, కొండా రెడ్డి,నాగేంద్ర రెడ్డి మొదలగు వారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ వాసులు అందరు కూడా కలిసి పనిచేస్తామని కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామని తెలియజేశారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో వెంగల్‌రావు నగర్ డివిజన్ బూత్ కమిటీ సమాశాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసి ఈసందర్భంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మారడానికి ప్రతి కార్యకర్తలు బాగా కష్టపడ్డారని ప్రశం సించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి కట్టెల శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ దేదీప్య రావు విజయ్, డివిజన్ నాయకులు రామకృష్ణ, వేణు, చిన్న రమేష్, శ్యామ్‌రావు, ఆంజనేయులు, డాక్టర్ ఆఫ్తాబ్, నాగేశ్వర్ రావు, చంద్రశేఖర్, కిట్టు, కట్టా లక్ష్మి, వెంకటమ్మ, విజయ, సుజాత, బూత్ ఇంచార్జ్‌లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయ సంరక్షణకు కృషి చేయాలి

▶ ఘనంగా ట్రెడిషినల్ డే.. ప్రిన్సిపాల్, హెడ్ ప్రో.డి.శ్రీరాములు



నవ తెలంగాణ-ఓయూ

విద్యార్థులు ఉన్నత విద్యతో పాటుగా మన దేశ, మన రాష్ట్ర సాంస్కృతి సంప్రదాయలను పెంపొందించాలని ఓయూ కామర్స్ ఆండ్ బీజీనెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్, ఎంబీఏ విభాగం హెడ్ ప్రో.డి.శ్రీరాములు అన్నారు. మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎంబీఏ విభాగం సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ట్రెడిషినల్ డే 2023లో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు దేశ, రాష్ట్ర మూలాలను ఎప్పటికీ విస్మరించకుండా వాటిని ముందు తరాలకు అందజేయాలని సూచించారు. వివిధ క్రీడలు, విద్య పరమైన, కల్చర్, రంగోలీ లాంటి పలు అంశలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కళాశాల ఎంబిఏ 3విభాగాలకు చెందిన విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. కార్యక్రమంలో డీన్ ప్రో.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రో.జి.నరేష్ రెడ్డి, ప్రో.స్మిత సాంబ్రాణి,డా.సుధ,డా.సంపత్ కుమార్, డా.జహంగీర్,డా.విద్యా సాగర్, డా.సమున్నత అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బేగంపేట / జూబ్లీహిల్స్

సనత్‌నగర్ నియోజవర్గంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచా రంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆడియో, వీడియో పాటల పోస్టర్‌ను సాయిబాబా నగర్ అధ్యక్షులు అర్జున్ పటేల్ గౌడ్ ఆధ్వర్యంలో తలసాని ఆవిష్కరించారు. ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున యువత తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సనత్ నగర్ నియోజకవర్గం నుండి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అత్య ధిక మెజార్టీతో గెలిపిస్తామని యువకులు ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి , గోపి లాల్ చౌహాన్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..

▶ కూకట్ పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం



నవతెలంగాణ-బేగంపేట్

మరోసారి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బేగంపేట్ డివిజన్‌లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజక వర్గంలోని బేగంపేట్ డివిజన్ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక అభివృద్ధి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల సహకారంతో బేగంపేట్ లో వున్న కూకట్‌పల్లి నాలాల పూడికతీత చేపట్టి ఆధునీకరణ చేశామ న్నారు. ఎక్కడికక్కడ సీసీ రోడ్ల నిర్మాణం, పార్కుల సుందరీకరణ, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశామని ఆయన తెలియజేశారు. ముందుగా శ్యామ్ లాల్ బల్డింగ్, ప్రకాశం నగర్, ప్రకాశం నగర్ ఎక్స్టెన్షన్, మయూరి మార్గ్, మాతాజీ నగర్‌లలో మాధవరం ప్రచారంలో పాల్గొన్నారు. ప్రకాశం నగర్‌లో యువత మాధవరంను భారీ గజమాలతో సత్కరించారు. ప్రచారంలో బేగంపేట కార్పొరేటర్ టి. మహేశ్వరి, డివిజన్ అధ్యక్షులు పొన్న బోయిన సురేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, అమరం శ్రీనివాస రెడ్డి, నాగు రఘునాథ్, నరేష్, సి.సత్యనారాయణ, కెంబాసారం సురేష్, శ్యామ్, బంగారి శ్రీను, సామాల పాండు, అరిఫ్, షరీఫ్ ఖాన్, కే.వి.రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



● కుత్బుల్లాపూర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 129 సూరారం డివిజన్‌లోని షాపూర్ నగర్ లో " కుత్బులాపూర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం " ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందకు మద్దతు తెలుపుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్‌ని భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించాలని నాయి బ్రాహ్మణ సోదరులు షాపు టు షాప్ ప్రచారం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు ఏ రేణయ్య, ప్రధాన కార్యదర్శి కే పరమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగింపు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బేగంపేట రూపు రేఖలు మారాయి



● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే బేగంపేట రూపు రేఖలు మారాయని కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం బేగంపేటలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద ర్యాలీలో కృష్ణారావుతో పాటు కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేట ప్రాంతం పల్లపు ప్రాంతంలో ఉండడంవల్ల వర్షాలు వచ్చినప్పుడు వరదనీరు ఇక్కడికి చేరుకుని అస్తవ్యస్తంగా ఉన్న మాట వాస్తవమేనన్నారు. కానీ ఇప్పుడు ఆ సయస్య లేదన్నారు. ఎన్నో ఏండ్లుగా బేగంపేట వాసులు పడుతున్న స్మశాన వాటిక కష్టాలను తొలగించామని నేడు అత్యాధునిక సదుపాయాలతో బేగంపేట వాసులకు స్మశానం వాటిక నిర్మించామన్నారు. ప్రతి గల్లీ గల్లీకి సీసీ రోడ్లు, అన్ని కులాలు, మతాలవారికి వారి సంప్రదాయాలు కనుగునంగా ప్రోత్సాహకాలు అందించే ముఖ్యమంత్రి కేసీఆర్‌నీ తిరిగి మళ్లీ అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. కూకట్‌పల్లి యోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీలను అధికారంలోకి రాగానే నేరవేరుస్తాం



● కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే నేరవేరుస్తామని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బేగంపేట్ డివిజన్‌లో నిర్వహించిన రోడ్ షోలో ఆయనతో పాటు అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి లకుమాదేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఒక్క శక్తి వంతమైనా అవతారళలో ఉంటారు. కాబట్టి సోనియామ్మ మనకు అన్నింట్లో ముందువరుసలో పెట్టారన్నారు. ఎన్నికలకు రోజులు దగ్గర పడ్డాయని దయచేసి ప్రతి ఒక్కరు అలోచించి కాంగ్రెస్ పార్టీకీ ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్య శ్రీరంగం, సీనియర్ నాయకులు గోట్టుముక్కల వెంకటేశ్వరావు, డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, మహిళా నాయకురాలు రమాదేవి, భారతమ్మ, వేణు, పల్లపు వేణు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి ఆదిత్య విల్లా గ్రాండీ ఓనర్స్ వారి విజ్ఞప్తి మేరకు సుధాకర్ రెడ్డి, వేణు ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ (అల్పాహార కార్యక్రమంలో) కుత్బుల్లాపూర్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు సంపూర్ణ మద్దత్తు తెలియజేశారు. నవతెలంగాణ-దుండిగల్

రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్



● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

● జగద్గిరిగుట్టలో గులాబీ మమయమైన రోడ్ షో

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుం నగర్, శ్రీనివాస్ నగర్, రింగ్ బస్తీలలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. రోడ్ షోలో భాగంగా జగద్గిరిగుట్ట పురవీధులు గులాబీ సంద్రంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మౌలిక వసతుల కల్పనలో రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలతో పోటీ పడుతుందన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో (3) నెంబర్ కారు గుర్తు పై ఓటు వేసి ముచ్చటగా మూడవసారి బిఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. అనంతరం రింగ్ బస్తీలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్ ఆధ్వర్యంలో రింగ్ బస్తీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు దాదాపు 400 మంది పురుషులు, మహిళలు, యువకులు ఎమ్మెల్యే కేపీ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కుత్బుల్లాపూర్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ ,వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ వేణు యాదవ్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130- సుభాష్ నగర్ డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగ్యలక్ష్మి కాలనీ వాసులు, వెంకటాద్రి కాలనీ వాసులు "మా సమస్యలను పరిష్కరించిన నాయకుడికి ధన్యవాదాలు అంటూ" ఏకగ్రీవ తీర్మానాలతో మద్దతు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై సుభాష్ నగర్ లో యువత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గత తొమ్మిదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని తెలియజేసేందుకు గంపల బస్తీ, రామ్ రెడ్డి నగర్ లలో పార్టీ కార్యాలయాలలతో పాటు తెలుగు తల్లి నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ 75 ఏండ్ల స్వతంత్ర భారతంలో వారు చేసింది ఏమీ లేక ప్రతిపక్ష పార్టీలు నిరాధారమైన ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నాలను చేస్తున్నయన్నారు. ఇలాంటి వారికి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలె శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు రంగారావు, ఎమ్మెస్ వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



తుగ్లక్ పాలనకు అంతిమ ఘడియలు



● కొలను హనుమంతరెడ్డి

● సీపీఐ జాతీయ నాయకులు కే.నారాయణ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ తుగ్లక్ పాలనకు అంతిమ ఘడియలు వచ్చాయని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ జాతీయ నాయకులు కే. నారాయణతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోడ్ షో లో భాగంగా అక్కడినుండి పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభించి కాంగ్రెస్, సీపీఐ పార్టీల నాయకులు ,కార్యకర్తలతో కలిసి భగతసింగ్ మార్గ్, నగర్ మీదుగా మగ్దూం నగర్ వద్ద మార్గ మధ్యమంలో ప్రజలకు అభివాదం చేస్తూ చివరగా జగద్గిరిగుట్ట బస్ స్టాండ్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే తమ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు అవుతాయని తెలిపారు. అనంతరం జగద్గిరిగుట్ట మోచి సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వన్నీరు గణేష్, సీపీఐ రాష్ట్ర నాయకులు కే. ఏసురత్నం, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ. ఉమా మహేష్, సీపీఐ నాయకులు వి.హరినాథ్ రావు, ఆయా పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

గాంధీకి నాయీ బ్రాహ్మణుల సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్, దొడ్ల వెంకటేష్ గౌడ్, వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుల ఆధ్వర్యంలో, ఆల్విన్ కాలనీ డివిజన్, వివేకానంద నగర్ డివిజన్, హైదర్ నగర్ డివిజన్‌లకు సంధించిన నాయి బ్రాహ్మణ సేవాసంఘం వారు బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతునట్లు ప్రకటించారు. ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ నాయి బ్రాహ్మణ సేవాసంఘం సభ్యులకు, బీఆర్ఎస్ కండువాలు కప్పి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజక వర్గంను ఎంతగానో అభివృద్ధి చేశామన్నారు. పార్టీకి కార్యకర్తలే శ్రీ రామ రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

బొల్లారంలో మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రచారం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మంగళవారం బొల్లారంలో ఎక్స్ సర్విస్ మెన్ లా అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనను గెలిపిస్తే, తాను అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తానని చెప్పారు. వారి సమస్యలను వెనువెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్వకుంట్ల తేజశ్వరరావు, జీ.డి. వసంత్ రావు, బిపి.వెంకటేష్, కెవి రెడ్డి , రవీందర్, కృష్ణ, శ్రీను, మాధవి తదితులు పాల్గొన్నారు.

పంచవతి సభ్యుల సమావేశంలో పాల్గొన్న కొలన్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిరోజు పాదయాత్రలో పాల్గొని పలుచోట్ల పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. మంగళవారం పంచవతి అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి నాయకులు శ్రీనివాస్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సోదరుడి కూతురు కొలన్ మేఘనా రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. అక్కడ అపార్ట్‌మెంట్‌లో ఉన్న ప్రజలందరూ మన కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంలో మన నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తప్పకుండా గెలుస్తుందని తెలియజేసి అధికారంకు వచ్చిన తర్వాత ప్రతి వీధిలో అపార్ట్‌మెంట్, కాలనీలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు వారంటీల అమలు గురించి తెలియజేశారు. ఆ తర్వాత శ్రీనివాస్ రెడ్డి ప్రగతి నగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారితో కలిసి చర్చించారు. తర్వాత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీలాంటి పెద్దవారు ఆశీస్సులు మాపై ఉండడం మాకు ఆశీర్వాదం అని తెలియజేసి ప్రతి ఒక్కరిని తన తండ్రిలా భావిస్తానని వారికి ఏ సమస్య వచ్చినా ఒక కన్న కొడుకుల ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, దాసరి మహేష్, ఇంద్ర, మధుసూదన్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.

మర్రి గెలుపు ప్రగతికి మలుపు



- కార్పొరేట్ మేకల సునీత

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజగిరి నియోజకవర్గ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గ్వెలుపు నియోజకవర్గ ప్రగతికి మలుపు అని 141 గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేట్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మంగళవారం రాజా నగర్, ఓల్డ్ మిరజాల్ గూడా, న్యూ మిరజాల్ గూడా, రాజా శ్రీనివాస నగర్, ఆత్మీయ సమ్మేళనంలో కార్పొరేటర్ సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మరోసారి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

గౌతమ్ నగర్‌లో బీఆర్ఎస్ ప్రచార జోరు

- ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తున్న నేతలు
- బీఆర్ఎస్‌కు బ్రమరథం పడుతున్న ప్రజలు
- కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్ రెడ్డి కి గెలిపిస్తామన్న భరోసా
- ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు

గౌతమ్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ప్రచార జోరు ఊపందుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై బ్రహ్మరథం పడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, మర్రికి మద్దతుగా మంగళ హారతులు పడుతున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మఱ్ఱి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, సిద్ధి రాములు, బైరు అనిల్, కాటం రాజు, నరహరి, రామచర్ల నర్సింగ్, బాచు, నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటు వేసి మర్రిని గెలిపించాలి



- మర్రి మమత రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజక వర్గం అభ్యర్థి మర్రి రాజ శేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమత రెడ్డి కోరారు. మంగళవారం ఆమె, 137 వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో ఆర్‌పీల సమావేశానికి ఆమె హజరైనారు. అనంతరం ఆమె, మౌలాలి, షఫీనగర్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి, ఇంటిల్లి పాదిని పలకరించి, బీఆర్ఎస్ కరపత్రాలను పంచి, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ గెలుపుతో మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: గౌతమ్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ప్రచార జోరు ఊపందుకుంది. స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్ రెడ్డి నేతృత్వంలో హిల్ టాప్ కాలనీ ఇందిరా నెహ్రూ నగర్ జ్యోతి నగర్ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధి రాములు, బైరు అనిల్, కాటం రాజు, నరహరి,రామచర్ల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్‌లో సీనియర్ నేత నేమూరి శ్రీధర్ గౌడ్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి సమక్షంలో పలువురు మైనారిటీ మహిళలు, సోదరులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి, వారి మెడలో గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ బంగారు తెలంగా ణ సాధనకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని సూచించారు.



అల్వాల్‌లో నందికంటి ప్రచారం...

134 అల్వాల్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఎంబీసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కారు గుర్తు పై ఓటు వేసి బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



నేరేడ్‌మెట్: మల్కాజిగిరిలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి అన్నారు. ఆమె, అల్వా ల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి వెంకటా పురం, వెంకటరావుపేట లలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షే మ పథకాలను చూసి అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలి పించేందుకు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇస్తే, మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాశ్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రాజేందర్ మైనారిటీ సోదరులు, వీణ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం నవంబర్ 22 2023 www.navatelangana.com

PUBLIC NOTICE

The General public are hereby informed **Smt.Korra Kamala W/o. Korra Naresh** aged about 32 years, Occ: Business, Rio. H. No: 18-1-292/47/113/A, Nayak Nivas Nagar colony,Uppuguda, Hyderabad Tetangana State approached my client M/s. Shriram Finance Ltd.. Himayathnagar Branch. Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed No: 8906/2022, dated 05.11.2022, regd., by S.R.O., Azampura in his favour with my client towards secure the loan amount. If any person/s or Financial institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, otheiwise my client will proceed with the transaction **SCHEDULE OF THE PROPERTY All** that the Portion of House Property Bearing GHMC No 18-1-252/47/114,115,116 on plot No : 114 a. 115) admeasuring 55 sq.. yards or equivalent to 45,58 sq.. mfrs.. (out 41200 sq.yards, situated at Naik Nivas Nagar Colony.Kandikal Gate . Hyderabad ,Ts 8. bounded by:
North :- Portion of H no : 18A-252/47/114,115,116, South :- Portion of H no : 18-1-252/47/114.115.116 East :- Neighbours House West :- road

(N.V.RAMANA MURTHY)
ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీని భారీ మేజార్టీతో గెలిపించాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని తులసి నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాంధీ ని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పూర్తి స్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీ కి వుండాలన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకోని ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కానుకగా ఇద్దాం అని ముక్త కంఠంతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

ఏ ఉద్యోగికీ అన్యాయం జరగనివ్వబోం : గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు డాక్టర్ ముజీబ్



నవతెలంగాణ- సిటీబ్యూరో

ఉద్యోగులకు అన్యాయం జరిగితే టీఎన్జీవో సంఘం ఎట్టి పరిస్థితులలో ఊరుకోదని, ఏ ఒక్క ఉద్యోగికీ అన్యాయం జరగదని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న ఉద్యోగులకు డెప్యూటేషన్ కోసం దరఖాస్తులు తెప్పించుకొని ఫైల్ పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో జీఓ నెంబర్ 317 అమలుపై ఆ సంస్థ ఉద్యోగులు ముజీబ్‌ను కలిశారు. వెంటనే రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అయాచితం శ్రీధర్‌కు ఉద్యోగుల సమస్యలను తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల నిబంధనలు ఉన్నందున ఎటువంటి బదిలీలు చేపట్టరాదని, ఎన్నికల తరువాత ప్రభుత్వం ఏర్పడినక ఉద్యోగులోతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు చైర్మెన్ స్పందిస్తూ ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన పని లేదని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తానని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్ , కోశాధికారి జక్కుల బాలరాజ్, శ్రీధర్, గ్రంథాలయ సంస్థ ప్రెసిడెంట్ కేసరి హనుమాన్ , రాణి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్‌ల పంపిణీలో మరింత వేగం పెంచాలి



- వికలాంగుల సహాయకుడికి కుడి చేతి వేలిపై సిరా చుక్క వేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను వేగవంతంగా పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్‌భవన్‌లో ఈ.వీ.ఎం.లపై జిల్లా ఎన్నికల అధికారి సెక్టోరియల్ అధికారులకు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు సెక్టోరియల్ అధికారులు బీ.ఎల్.ఓ ల ద్వారా ఇంటింటికీ ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను పంపిణీ చేయాలని, సంబంధిత సమాచారాన్ని బీ.ఎల్.ఓ యాప్ ద్వారా పొందుపరిచే విధంగా ఆర్.ఓ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు పంపిణీ చేసిన ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లన నివేదికను రిటర్నింగ్ అధికారికి పంపాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఈ ఎన్నికల్లో ప్రవేశపెట్టిన హోం ఓటింగ్‌లో భాగంగా 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు తమ ఇంటి వద్ద ఓటు వేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హోం ఓటింగ్‌లో సెక్టోరియల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, పోలింగ్ ఏజెంట్‌లు తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటింగ్ అనంతరం వారికి వేలిపై సిరా చుక్క వేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజు వికలాంగులకు సహాయకుడిగా వచ్చిన వారికి కుడి చేతి వేలిపై సిరా చుక్క వేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పీ.ఓ.లకు మెటీరియల్ పంపిణీ చేసేటప్పుడు సంబంధిత సెక్టోరియల్ అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఈ.వీ.ఎం, బీ.యూ, వీ.వీ ప్యాట్‌లపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీ.ఈ.ఓ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖైరతాబాద్ ఆర్.ఓ, జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రె, అడిషనల్ కమిషనర్ శంకరయ్య, కంటోన్మెంట్ సీ.ఈ.ఓ మధుకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పోలీస్, పీ.ఓ. పోలింగ్ అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు జిల్లాలోని 15 నియోజకవర్గాలలో ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 15 నియోజకవర్గాలలో ఎన్నికల విధులు నిర్వహించే పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఇతర పోలింగ్ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఆయా నియోజకవర్గాల్లో సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎన్నికల విధులు నిర్వహించనున్న పోలీసు అధికారులు, సిబ్బంది ఆయా నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. అదే విధంగా కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ తహశీల్దార్ కార్యాలయం, చార్మినార్ నియోజకవర్గం మొఘల్‌పుర స్పోర్ట్స్ కాంప్లెక్స్, బహదూర్‌పుర నియోజకవర్గం బహదూర్‌పుర తహశీల్దార్ కార్యాలయం ఫెసిలిటేషన్ సెంటర్‌లలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించారు. సనత్‌నగర్, ముషీరాబాద్, అంబర్‌పేట్, సికింద్రాబాద్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ సెంటర్‌లలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను డిప్యూటీ డీ.ఈ.ఓ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు.

జిల్లాలో పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. రాష్ట్ర శాసనసభ-2023 ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఎన్నికలకు ఎన్నికల కమిషన్ సూచనలు తప్పకుండా పాటిస్తున్నామని, జిల్లాలో పోలింగ్ నిర్వహణకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. తమరి సూచనల ప్రకారం ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లా వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికతో పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సువిధ యాప్‌లో ఇప్పటి వరకు వచ్చినవన్నీ పూర్తి చేశామని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూస్తున్నామని, ఈ విషయంలో ఆర్వోలతో మానిటరింగ్ చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే వారి ఓటర్ల జాబితా వివరాలను అందజేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్స్‌కు ముందస్తుగానే ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. జిల్లాలో నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ చేయడంతో పాటు ప్రతి ఓటరుకూ ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్నామని, అందుకు ప్రతి రోజూ నివేదిక తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నాం అని తెలిపారు. జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి కష్ణారెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి వంశీమోహన్, జిల్లా ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గైనకాలజీపై వార్షిక జాతీయ సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్త్రీ, శిశుసంరక్షణ కోసం ప్రీమియర్ హాస్పిటల్‌గా వెలుగొందుతున్న అంకుర హాస్పిటల్, 'జర్నీ ఇన్ యుటెరో టు సెనెసెన్స్' అనే అంశంపై అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్, అత్తాపూర్ వారు ప్రత్యేకంగా సదస్సుని నిర్వహించింది. ఈ సదస్సుకు తెలంగాణ వ్యాప్తంగా 200 మంది ప్రాక్టీసింగ్ గైనకాలజిస్టులు హాజరయ్యారు. ఈ సదస్సులో పాల్గొన్న వారి వృత్తిపరమైన అభివృద్ధిలో సహాయపడటానికి స్త్రీ జననేంద్రియ, ప్రసూతి శాస్త్రంలో తాజా సాంకేతికతలు, ప్రక్రియలను అర్థం చేసుకోవడానికి ఇది విభిన్న శ్రేణి అంశాలను కవర్ చేసింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా గాంధీ హాస్పిటల్ అండ్ మెడికల్ కాలేజీకి చెందిన మాజీ ప్రొఫెసర్ డాక్టర్ హేమలత రంగాచారి, ఎండీ, డీజీఓ పాల్గొన్నారు. 'జర్నీ ఇన్ యుటెరో టు సెనెసెన్స్' పై సదస్సులో గైనకాలజీ, ప్రసూతి శాస్త్ర రంగంలో మార్గదర్శకులు తమ వినూత్నమైన నైపుణ్యాన్ని సంబంధిత విభాగాల్లో ప్రదర్శించారు.

ఎన్నికల ఏర్పాట్లకు చర్యలు



- జిల్లా ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమన్ మిట్టల్‌తో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్
- కలెక్టరేట్లో ఎంసీఎంసీ, సీ-విజిల్, 1950, గ్రీవెన్స్ సెల్ పని తీరు పట్ల జిల్లా ఎన్నికల పరిశీలకుల సంతృప్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో శాసనసభ ఎన్నికలకు ఐదు నియోజకవర్గాలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసేలా అవసరమైన చర్యలను ముందస్తుగానే చేపడుతున్నామని, ఈ విషయంలో అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌కు వచ్చిన జిల్లా ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమన్మిట్టల్తో కలెక్టర్ తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా సమావేశమై ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతవరణంలో జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టామని తెలిపారు. ఎన్నికలకు అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసి అందుకు అనుగుణంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమన్ మిట్టల్లు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) కేంద్రాన్ని పరిశీలించారు. ఐదు నియోజకవర్గాలకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా నిర్వహణలో భాగంగా ఎన్నికల సంబంధిత సమాచారం, ఎంసీఎంపీ ద్వారా ఎన్నికల్లో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్, ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయడం, రోజు వారి నివేదికల నిర్వహణ, పెయిడ్ న్యూస్ కేసుల వివరాలు సోషల్ మీడియాపై పర్యవేక్షణ చేయడం వాటి గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ రూంను సందర్శించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరును గమనించారు. చెక్ పోస్టుల వద్ద ఎస్ఎస్‌టీ బృందాల పని తీరును, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూంలో జీపీఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. సీ-విజిల్, గ్రీవెన్స్ సెల్, టోల్ ఫ్రీ నెంబర్లకు వచ్చిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలను తెలుసుకుని అధికారులు, సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

13

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA

బుధవారం | నవంబర్ 22 2023 | www.navatelangana.com

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT : IBRAHIMPATNAM
O.S.NO: 282 OF 2022

Between; -
Putli Begum & Others .....Plaintiff
AND
Syed Yousuf & Others .....Defendants

NOTICE

TO,
Syed Shabaz,S/o.Late Riyazuddin Grand Son of: Ameena Bee late, Aged about: 24 years, Occ: Pvt Job, R/o.17-1-196/B, Kashim Colony, Madannapet, Saidabad, Hyderabad
.....Defendant No:17

Whereas the above named Plaintiffs filed the above suit for Partition and Separate Possession against the Defendants before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahimpatnam.

Please take notice that the above suit is posted to **14/12/2023** for your appearance and in case of your failure to appear in person or through an Advocate on the said date at **10.30 A.M** before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahimpatnam, otherwise the matter shall be decided based on material available on record.

(BY ORDER OF THE COURT)
SD/
N.SANTHOSH KUMAR
V.RAGHUNANDAN GOUD
ADVOCATES
Office at Flat No: 301,3rd floor. Viswa Priya Nivas Apts. Dilsukh Nagar, Hyderabad
Cell:9848933543

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE-CUM- IV ADDITIONAL METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT :: AT L.B.NAGAR
O.S.NO. 690 OF 2023

Between:
Sri Ratnpalli Lalitha and others ... PLAINTIFFS
AND
The Tahasildhar Ghatkesar Revenue Mandal and others ...DEFENDANT

To
ALL CONCERNED .. Defendant No.2

PUBLIC NOTICE

Please take notice that above name Plaintiffs have filed the above O.S. against the defendants for declaration the Plaintiff has Legal heir and the same is posted on 24.11.2023 for your appearance, therefore whoever am hereby directed to appear before the Hon'ble Court on 24.11.2023 at 10:30 a.m. either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

(BY ORDER OF THE COURT)
M/s. K. Ravi Kanth
Advocate
42-858, Main Road Moula-Ali, Hyderabad

IN THE COURT OF THE HON'BLE Xth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O. S. No: 410 of 2023

Between :
State Bank of India ...Plaintiff
AND
Peyyala Anuradha ...Defendant

To
Peyyala Anuradha W/o. P Ananda Rao, Aged 35 years, Occ: Employee, R/o. H. No 8-3-229/V/S-6, Plot No 303, Venkatagiri Nagar, Gnanakshethra School, Yusufguda Hyderabad 500045.

NOTICE

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 19.12.2023. Hence your are hereby directed to appear before the said court on 19.12.2023 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

// By order of the Court //
B. Sriram Kartik,
S Kishore,
Advocates,
Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyd-68.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE: KRISHNA DISTRICT, MACHILIPATNAM.
IA. No: 312/2023
IN
OS No: 25/2022
(Final Decree Petition)

BETWEEN:
Bathena Ratnamala ....Petitioner/Plaintiff
Vs
Sudgani Lakshmi Veera Venkata Ramanjaneyulu & Others

NOTICE

To,
R4: Sudagani Ramesh, S/o. Late. S. Narayana Rao Pvt. employee R/O. H.No: 10-148/40/2, Plot No: 93,Sai Nagar, Balanagar, Hyd.

పైన పేర్కొన్న 4 వ రెస్పాండెంటుకు పైనంబరు **IA No:312/2023 in OS No: 25/2022 (Final decree petition)** నోటీసు నిమిత్తము ది.13/12/2023వ తేదీకివాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం గం.10.30 నిమిషాలకు **R4** పైన పేర్కొన్న కోర్టులో స్వయంగా కాని లేదా న్యా యవాదిగారిద్వా రా గాని హాజరు అయి ఆక్షేపణ లు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్ష మున తీర్మా నింప బడును.

వాయిదా.13/12/2023
(శ్రీకోర్టువారిఉత్తర్వు లతో)
మచిలీపట్నం

T. C. క్రాంతి
పిటీషనరు తరపు న్యా యవాది
D.No: 3/422, Irani Street, Inagudurupet, Machilipatnam - 521 001.
Mobile: +91 98480 50878

IN THE COURT OF THE HON'BLE Xth JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT AT : HYDERABAD
O. S. No: 3860 of 2022

Between :
State Bank of India ...Plaintiff
AND
Adi Srinvias Rao ...Defendant

To
Adi Srinvias Rao S/o. A Madhava Rao, Aged 47 years, Occ: Employee, R/o H. No 1-40/A, Maseed Banda, Kondapur, Serilingampallay R.R. district - 500084.

NOTICE

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 19.12.2023. Hence your are hereby directed to appear before the said court on 19.12.2023 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

// By order of the Court //
B. Sriram Kartik,
S Kishore,
Advocates,
Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyd-68.

PUBLIC NOTICE

Under the instructions of my client **SYED IBRAHIM ALI S/O.SYED MEHMOOD ALI,** aged about 39 years, Occupation: Pvt. Employee, resident of Plot No.84, Dream City, RCI Road, Mallapur. Balapur, Hyderabad-500005, formerly residing at H.No.3-15-V4/110, Sahara States, Mansoorabad Road, L.B.Nagar, Hyderabad - 500068, humbly submit that on 15th November, 2023, while I was went to Mallapur 'x' Roads, to get Xerox copies from Xerox centre, after reaching Mallapur 'x' roads, I checked my plastic back containing the Original Sale Deed, vide Document No.3795 of 2013, property of Plot No.10 (East Part), admeasuring 110 sq.yards or its equivalent to 91.96.Sq.mtrs., In Survey No.176/2/, situated at Kuntllor Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under Kuntllor Grampanchayath, under Registration Sub District, Hyderabad East, bounded by **North:** 30 ft Wide Road, **South:** Plot No.11, **East:** 25ft Wide Road, **West:** Plot No.10 (West Part), fund missing, which was I purchased on 22th May, 2013 from **Smt. T. SWETHA W/o. M. KRISHNA KISHORE.** It is requested to general public if anybody found the said document kindly handed over to the parties of the undersigned advocate, they will be suitably rewarded. If any without having any right keeping the document and try to utilize the same document they will be punished according to the provisions of the law.

K. SATYANARAYANA
ADVOCATE
E.R.No: AP/883/2014
B-539, H.No:6-2-587, Near Ganesh Temple, Vanasthalipuram, Hyderabad-500070.
Cell: 9393938830, 9391445567

CHANGE OF NAME

It is submitted that I am Citizen of Indian, my date of birth is 18-12-1978 holder of Indian Passport No. **K5505662, date of issue 17-12-2012 date of expiry 16-12-2022. My name mentioned in Passport as NAZEER UDDIN , Instead of MOHAMMED NAZEER UDDIN, I State that** my name to be correct as, **MOHAMMED NAZEER UDDIN S/o MOHAMMED ALIMUDDIN.**

IN THE COURT OF THE HON'BLE IXth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O. S. No: 4868 of 2022

Between :
State Bank of India ...Plaintiff
AND
Nenavath Shanker ...Defendant

To
Nenavath Shanker S/o. Bichya, Aged 52 years, Occ: Employee, R/o H. No 9-4-38/1, Mahankalamma Thota, Champapet, Saroornagar, Hyderabad 500079.

NOTICE

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 13.12.2023. Hence your are hereby directed to appear before the said court on 13.12.2023 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

// By order of the Court //
B. Sriram Kartik,
S Kishore,
Advocates,
Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyd-68.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT : IBRAHIMPATNAM
I.A.NO: 280 OF 2022
IN
O.S.NO: 282 OF 2022

Between;
Putli Begum & Others .....Petitioners/Plaintiffs
AND
Syed Yousuf & Others ...Respondents/Defendants

NOTICE

TO,
Syed Shabaz, S/o.LateRiyazuddin Grand Son of: Ameena Bee late, Aged about 24 years, Occ: Pvt.Job R/o.17-1-196/B, Kashim Colony, Madannapet, Saidabad,Hyderabad
.....Respondent No:17

Whereas the above named Petitioners/Plaintiffs filed the suit for Partition and Separate Possession along with application vide IA NO: 280/2022 in O.S.NO: 282/2022 against the Respondents/Defendants before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahimpatnam.

Please take notice that the above IA NO: 280/2022 in OS NO:282/2022 is posted to **14/12/2023** for your appearance and in case of your failure to appear in person or through an Advocate on the said date at 10:30 A.M before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahimpatnam, otherwise the matter shall be decided based on material available on record.

(BY ORDER OF THE COURT)
SD/
N.SANTHOSH KUMAR
V.RAGHUNANDAN GOUD
ADVOCATES
Office at Flat No: 301,3rd floor. Viswa Priya Nivas Apts. Dilsukh Nagar, Hyderabad
Cell:9848933543

IN THE COURT OF THE HON-BLE XTH JUNIOR CIVIL JUDGE COURT, CITY CIVIL COURT AT: HYDERABAD
OS NO.5492 OF 2023

Between:
1) Jonnalagadda Suryanarayana Murthy,Aged about.68 years S/o.Late Lakshmi Narayana, occ: Retd employee,R/o.H.No 1-9-699/700 Flat No.409,Eden enclave Adikmet Road, opp Nallakunta PS, Adikmet, Hyderabad-500044.
2)Harish Lakshman Jonnalagadda, Aged about. 35 years S/o. J.S. N Murthy, occ: Pvt service,R/o.H.No. 1-9-699/700 Flat No.409,Eden enclave Adikmet Road, opp Nallakunta PS,Adikmet, Hyd-44.
3)Lakshmi Himabindu Jonnalagadda,Aged about. 30 years D/o. J S N Murthy, occ: House wife,R/o. H.No.1-9-699/700 Flat No.409 Eden enclave Adikmet Road, opp Nallakunta PS,Adikmet, Hyd-44 ...Plaintiffs
A N D
1) Mandal Revenue Office(Tehsildar),Musheerabad Mandal Hyderabad.
2) All Concerned ...Defendant

To,
All Concerned

Please take notice that the above suit is filed by the Plaintiff to declare them as the only legal heir of deceased Late J.Sudha Rani and the same is posted to 08.12.2023 for appearance in the above said Court at 10:30 a.m if anyone wants to defend the said suit shall attend the court in person or through counsel. Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined.

(BY ORDER OF THE COURT)
Counsel for Plaintiffs
M.SEETHA RAMAIAH
MUTHYAMPETA DEEPA
Advocates
Akula Narayana colony, Near Santoshi Maata Temple, Picket, Secunderabad-500026.
Mobile.7893465311

FORMAT C-1

(For political parties to publish in the news papers,

Declaration about criminal cases/

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : : **SRIRAMULU YADAV ANDELA,** S/o AGAMAIAH ANDELA, Aged about 46years,R/oPlot No. 103, Vijaya Laxmi Nagar Colony . Opp M.V.S.R Engineering college . Nadergul Village. Balapur Mandel. Ranga Reddy District .Telangana State 501510.

Name of political party : **BHARATIYA JANATA PARTY (BJP)**
Name of Election : **GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**
*Name of Constituency : **50 MAHESHWARAM CONSTITUENCY**

I SRIRAMULU YADAV ANDELA, (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases **(B) Details about cases of conviction for criminal offences**

Sl. No	Name of Court	Case No.Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of Order(s)	Description of offence(s) & punishment imposed
1.	VI M.M COURT R R DISTRICT AT LB NAGAR	F I R No. 79521 PRC 122 OF 2022 PS, MEER PET, RACHAKONDA APPEARANCE	306.506 R/W 34 of I P C. Accused NA Person abated the deceased to commit suicide	-Nil-	Not applicable
2.	V M.MCOURT R.R DISTRICT. AT LB NAGAR	FIR No.834 of 2018 P.S SAROOR NAGAR,RACHAKONDA STC 18 of 2019, EXAMINATION	188 of I.P.C & 21/76 of H.C.P.A violating the model code of conduct	-Nil-	Not applicable
3.	VI M.M COURT R.R DISTRICT.AT LB NAGAR	FIR No. 283 of 2023 P.S MEERPET C.C. 1066 of 2023, APPEARANCE	188,341,653 R/w 34 of C and Section 31 of H.C.P.A Violating the model code of conduct & obstructing the Government servant from discharging their duties	-Nil-	Not applicable
3.	VII M.M COURT R.R DISTRICT. AT Hayath nagar	STC. 382 OF 22, FOR COMPRO-MISE	138 of N I ACT	-Nil-	Not applicable

"In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency

ANDELA SRIRAMULU YADAV
CONTESTING CANDIDATE FROM
BJP (50) MAHESHWARAM CONSTITUENCY

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యేను అఖండ మేజార్టీతో గెలిపించాలి

- కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అఖండ మేజార్టీతో గెలిపించాలని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణారావుని భారీ మెజారిటీతో గెలిపించాలని ముస్కిపేట్, చిత్తరమ్మ నగర్‌లలో ఆమెతో పాటు డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరించారు. గడిచిన 9 ఏండ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుపేదలకు బీఆర్ఎస్ అండ



- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నిరుపేదల పాలిట బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం డివిజన్‌లో ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని 4వ ఫేస్, 7వ ఫేస్‌లో పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి రాబోయే రోజుల్లో హైదరాబాద్ రూపురేఖలు మారే విధంగా పక్కా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కృష్ణారావుని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 129 - సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ ఎం.జే.ఎస్ గార్డెన్ వద్ద మంగళవారం నిర్వహించిన వికలాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ కె.వాసుదేవ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల హయాంలో పెన్షన్ రూ. 200 ఇచ్చేందుకు నాన అవస్థలు పడేవారని కానీ, నేడు బీఆర్ఎస్ పాలనలో రూ. 4016 లు అందిస్తున్న మనసున్న మారాజు సీఎం కేసీఆర్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దాదాపు 4653 మందికి ఆసరా పెన్షన్లను, గిఫ్ట్ ఏ స్మైల్ కింద 150 మంది వికలాంగులకు స్కూటీలను అందించామని తెలిపారు. సుభాష్ నగర్ డివిజన్‌లో వివలాంగులకు లూయిస్ బ్రెయిలీ భవనం పేరుతో ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో మరింత మందికి ఆసరా పెన్షన్లను అందజేస్తామన్నారు. ఈ సంక్షేమాన్ని ఇలాగే కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, బీసు వెంకటేష్ గౌడ్, మల్లారెడ్డి, శ్రావణ్ కుమార్, సువర్ణ, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని 11, 12వ వార్డులల్లోని ఇందిరమ్మ కాలనీ, 13వ వార్డులోని వినాయక నగర్ కాలనీ, 14వ వార్డులోని ఉదయగిరి కాలనీ, ఎస్సీ, అయోధ్య విల్లాస్, బస్తీలలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించగా స్థానిక మహిళలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కి బోనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎటువంటి అభివృద్ధికి నోచుకోని నగర శివారు



మున్సిపాలిటీలు గత తొమ్మిది ఏండ్ల కాలంలో సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చెందాయన్నారు. అభివృద్ధి విషయంలో ప్రతిపక్ష పార్టీల మాటలకు మోసపోకుండా నవంబరు 30న జరిగే ఎన్నికల్లో ముచ్చటగా మూడవసారి మూడవ నెంబర్ పై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో అఖండ విజయాన్ని అందించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, వైస్ చైర్మెన్ పద్మారావు, సుజాత వెంకటేష్, నవనీత మల్లేష్, ఎలిగ సత్యనారాయణ, భరత్, సీనియర్ నాయకులు కొమురయ్య యాదవ్, సగ్గిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.



మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలి



- హస్తం ప్రజల అభయ హస్తం
- కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేర్లింగంపల్లి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ అభ్యర్థి జగదీష్ గౌడ్ షంషీగూడ, ధరణి నగర్, ఆస్బెస్టాస్ కాలనీలో ప్రజలతో మమేకమవుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. పలు ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించడంతో పాటు, ప్రజలకు వద్ద వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ వారి సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ర్యాలీకి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ యొక్క మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను ఆయన ప్రతి ఒక్కరికి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అమల్లోకి వస్తే మహిళలకి, వృద్ధులకి, ప్రతి ఒక్కరికి లభించే లాభాల గురించి ఆయన అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్, బసంత్ రాజ్, శిరీష సత్తూర్, గోపాల్ దుర్గపల్లి, సుధాకర్ రెడ్డి, రెహమాన్, మారెళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా ముద్దుబిడ్డ దరువు అంజన్న కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఉద్యమాల పురిటి గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ యుద్ధ వీరుడు, మాజీ ఓయూ జెఏసీ చైర్మెన్ దరువు అంజన్న గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాణిక్ రావు ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లాడుతూ.. దొర గడీల బంధీ అయిన తెలంగాణ తల్లికి విముక్తి కలిగిస్తానని ప్రతిజ్ఞ చేశారు. 60 ఏండ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణ కేసీఆర్ చేతిలో పెడితే ఈ పది సంవత్సరాలలో ఐదు లక్షల అప్పుచేసి బిక్షపు తెలంగాణ చేశారని అన్నారు. తెలంగాణలో ఒకవైపు నిరుద్యోగుల ఆత్మహత్యలు, మరొకవైపు రైతుల ఆత్మహత్యలు విలయతాండవం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అంటే బరితెగించిన రాష్ట్ర పార్టీ అని అంటూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుంటానని బీఆర్ఎస్ పాలనను అంతం చేసేంతవరకు తన పాట ఆపనని కుటుంబ పాలన అంతం చేసి ప్రజాస్వామిక తెలంగాణను సాధిస్తానని శపథం చేశారు.



బీఆర్ఎస్ రాక్షసుల పాలన పోవాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని భావించి కాంగ్రెస్‌లో చేరినట్టు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలోని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.

కేపీహెచ్‌బీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ డివిజన్‌లోని రమ్య గ్రౌండ్స్ దగ్గర డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలు పాల్గొని ప్రారంభించారు.

కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కొలను హనుమంత్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు . మంగళవారం రంగారెడ్డి నగర్ డివిజన్ ఐడీపీఎల్ ,గుడెన్ మెట్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు బి.నర్సింగరావు పటేల్, ఎం.ప్రవీణ్ కుమార్, జీ.రమణ, ఈ. వెంకటేష్, బాబాలు ఆయనను కలిసి కాంగ్రెస్ చేరారు. ఈ మేరకు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొలను మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనపై ఎంతోమంది విసుగు చెందారని ప్రజలు మార్పు



కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే 6 గ్యారంటీలు అమలుపరుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తైలం శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

మేయర్ కోలన్ నేతృత్వంలో ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గెలుపును ఆకాంక్షిస్తూ వారి గెలుపే ధ్యేయంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ 30వ డివిజన్ సీనియర్ నాయకులు కొలన్, సునీల్ రెడ్డి, నాగరాజు యాదవ్ ,(ఎస్ఎంసి జనరల్ సెక్రటరీ) సతీష్ , కార్యకర్తలు, మహిళలు, యువకులు,పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి పాదయాత్రగా ఆయా డివిజన్‌లో వీధి, వీధి ఇంటింటికీ పార్టీ ప్రచార కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.

భర్త గెలుపు కోసం ఆయన సతీమణి ప్రచారం



నవతెలంగాణ-బాలానగర్

ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతీమణి మాధవరం లక్ష్మీబాయి, కూతురు శ్రీలత, కోడలు మాధవరం అమూల్య, రమాదేవి కూకట్‌పల్లి మహిళా ప్రెసిడెంట్ అనితా శ్రీ పాద్ బృందం బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని స్వర్ణదామ నగర్‌లో వెంకటేశ్వర స్వామి గుడి గంగపుత్ర కాలనీ మహంకాళి దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిపి ప్రచారాన్ని ప్రారంభించారు. మంగళవారం నిర్వహించిన ఈ ప్రచారం ఎల్బీనగర్, భవాని నగర్, మందుల బస్తీ తదితర ప్రాంతాల్లో డోర్ టు డోర్ తిరుగుతూ కేసీఆర్ ఇచ్చిన పథకాలు కృష్ణారావు గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు వచ్చే ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఓటరును కోరారు. అనంతరం మాధవరం కుటుంబ సభ్యులు మాధవరం లక్ష్మీబాయి, మాధవరంకూతురు శ్రీలత, రమాదేవి, ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మాతృమూర్తి ముద్దం లక్ష్మమ్మను కలిసి ఆశీర్వాదం తీసుకొని కార్పొరేటర్ సతీమణి ముద్దం భాగ్యమ్మతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కర్రె లావణ్య జంగయ్య, లలిత, అనురాధ, శశికళ, స్వరూప, ఉదయ్, రాణి, సరోజా పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకే మా సంపూర్ణ మద్దతు



- రాష్ట్ర కమ్మర్ల సంఘం నేతలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం 1355/07 స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర కమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పాలకుర్తి, జనగాం నియోజకవర్గాల బీఆర్ఎస్ అభ్యర్థులు ఎర్రబెల్లి దయాకర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డిలకు వేర్వేరుగా కలిసి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమ్మర్ల సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర్లను గుర్తించి హైదరాబాద్ కేంద్రంలో మూడు ఎకరాల భూమి, మూడు కుమ్మర ఆత్మ భవనం భవనాలతో పాటు మూడు కోట్ల రూపాయలు కేటాయించి తమకు సరైన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అదేవిధంగా తొలి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ కుమ్మర్లకు ఇవ్వడం కుమ్మర్లను గుర్తించినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావాలని నియోజకవర్గాలలో కుమ్మర్లము స్వచ్ఛందంగా మద్దతు తెలియజేస్తూ ప్రచారం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాల అభ్యర్థులను కలుస్తూ వారికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కుమ్మర్ల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆకారపు రామ్మోహన్ ,రాష్ట్ర అధ్యక్షుడు నీలిగొండ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఏనుగుతల యాదగిరి, అసోసియేట్ అధ్యక్షులు కొన్ని సిద్ధులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగాల జనార్ధన్, రుద్రారం సురేష్, కుమ్మరి హనుమంతు, పిడిశెట్టి రాజు, పాల్గొన్న వారిలో ఉన్నారు.

కుత్బుల్లాపూర్ గ్రామంలో " ప్రజా దీవెన సభ "

- కోలన్ హన్మంత్ రెడ్డి
- మాజీ డీసీసీ అధ్యక్షులు కె.ఎం. ప్రతాప్



నవతెలంగాణ-కుత్బులాపూర్

కుత్బుల్లాపూర్ గ్రామంలో ప్రజా దీవెన సభ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు కె.ఎం. ప్రతాప్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీమతి దీపా అనిల్ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా నుండి కాపాడి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మింపజేసి పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం జరిగిందన్నారు. దత్తాత్రేయనగర్‌లో 1200 గజాల ప్రభుత్వ స్థలాన్ని కాపాడి కరెంటు కష్టాల నుండి విముక్తి పొందడానికి అందులో 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను నిర్మింపచేయమని కోరాం.. కానీ పాలకుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నిర్మించలేకపోయాం. షాపూర్‌నగర్‌లో ప్రభుత్వ స్థలాన్ని కాపాడి అందులో రాజీవ్‌గాంధీ పార్కును నిర్మింప చేశామన్నారు. మీనాక్షి ఎస్టేట్‌లో, గాయత్రినగర్‌లో పార్కులను అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అన్ని ప్రాంతాల వారిని, అన్ని మతాల వారిని, అన్ని కులాల వారిని సమానంగా చూస్తుందన్నారు. కాంగ్రెస్ కా హాత్ గరీబోంకా సాత్ అన్నారు. నేటి దుష్ట అహంకార పరిపాలనను అంతమొందించాలంటే ఈ నెల 30వ తేదీన జరగబోయే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కొలను హన్మంత్‌రెడ్డి గారిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు జహంగీర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలీసు జీవేందర్‌రెడ్డి, బెంబడి మల్లారెడ్డి, యుద్ధంరెడ్డి, అవిర జేమ్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి కళాశాలలో అవగాహన సదస్సు



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపకతలపై కళాశాల ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలానగర్ ఎమ్ఎస్ఎమ్ఈ అసిస్టెంట్ డైరెక్టర్ కేసి చౌదరి విచ్చేసి కేంద్ర ప్రభుత్వం అందించే ఎంప్లాయ్ గ్యారెంటీ ప్రోగ్రాం, ముద్ర లోన్స్, స్టార్టప్ ఇండియా వంటి పథకాల గురించి విద్యార్థులకు వివరించారు. నేటితరం విద్యార్థులు ఉద్యోగ అన్వేషణ కాకుండా ఉద్యోగాలు నెలకొల్పే దిశకు ఎదగాలని అందుకు తగిన ప్రతిభను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు, స్టార్టప్ ఇండియా ద్వారా స్టార్టప్స్ ఉతం లభించగలరని తద్వారా నూతన ఉద్యోగాలు సృష్టించబడతాయని అందుకు కావాల్సిన సహాయ సహకారాలు ఎమ్ఎస్ఎమ్ఈ ఎల్లవేళలా అందిస్తుందని తెలిపారు. నూతన స్టార్టప్స్ లకు తాము ఎల్లప్పుడూ సహకారిగా నిలుస్తామని తెలిపారు. యువత నూతన స్టార్టప్ల వైపు అడుగులు వేయాలని కోరారు. అనతరం కళాశాల కార్యదర్శి జై త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా యువత నూతన ఆవిష్కరణ వైపు అడుగులు వేయాలన్నారు. డైరెక్టర్ డా.మోహన్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు కాలానికి అనుగుణంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఆర్ లోకనాథం మాట్లాడుతూ తమ కళాశాల ఎంచుకున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని వారు నూతన ఆవిష్కరణ వైపు అడుగులు వేయాలని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కోశాధికారి జే.త్రిలోక్ రెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త ఎం.శోభన్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఫతేనగర్ డివిజన్ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాం

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ-బాలానగర్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరెంటు కోతలతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 24 గంటల ఉచిత కరెంటు రైతులకు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ సతీష్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలో ప్రజా ఆశీర్వాద ర్యాలీలో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఒకప్పుడు ఫతేనగర్‌లో మంచినీళ్లు లేని వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటూ, వర్షం వస్తే రోడ్లు, బురదమయం అయ్యేవన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. నేడు పూర్తిస్థాయిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామనడంలో సందేహం లేదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎల్బీనగర్ గడ్డ..బీఆర్ఎస్ అడ్డా.. : కేటీఆర్



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా.. అని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎల్బీనగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి మద్దతుగా సోమవారం రాత్రి నిర్వహించిన రోడ్ షోలో మంత్రి పాల్గొని మాట్లాడారు. 3 గంటలు కరెంటు కావాలా, 24 గంటల కరెంటు కావాలో ఓటర్లు ఆలోచించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం ఇచ్చినా ఏం చేయలేకపోయిందని ఆరోపించారు. దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హయాంలోనే ఎల్బీనగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి..ఎల్బీనగర్ అభివృద్ధికి బాట వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రామ్మోహన్ గౌడ్, బీఎన్‌రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న గౌడ్, వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, కటిక రెడ్డి అరవింద్ రెడ్డి, చింతల రవికుమార్ గుప్తా పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డి హయాంలోనే అభివృద్ధి..



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఆయా కాలనీ వాసులు ఏకకంఠంతో అన్నారు. ఈ ఎన్నికల్లో భాగంగా హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సుభద్ర నగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు మంగళవారం నిర్వహించిన ఆ కాలనీ సమావేశానికి ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. ఈ అభివృద్ధి పనుల సాక్షిగా మళ్లీ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్ముకుంటే ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, శ్రీనివాస్, సుభద్ర నగర్ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారంలో చాపల శ్రీనివాస్ రెడ్డి



ఎల్బీనగర్‌లో దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే ఆయన గెలుపునకు చిహ్నంగా మారాయని వనస్థలిపురం జీహెచ్ఎంసీ వార్డ్ నెంబర్ చాపల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం క్రిస్టియన్ కాలనీ, రాజిరెడ్డి నగర్, హస్తినాపురం ఈస్ట్‌లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి, సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు బీఆర్ఎస్‌లో చేరిక..



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, ముద్దగొని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఆమెకు గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో సుధీర్ రెడ్డి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే..మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

నవతెలంగాణ - సంతోష్‌నగర్



ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో హనుమాన్ ఆలయ డైరెక్టర్ సిహెచ్ యాదిరెడ్డి, సీనియర్ నాయకులు ఇంజమూరి రాఘవచారి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ, శ్రీనివాస్ రెడ్డి, నితీష్ రెడ్డి, మంగ, మహాలక్ష్మి, మమత, శ్రీనివాస్, సువర్ణ, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాస వనభోజనంలో సుధీర్ రెడ్డి..



నవతెలంగాణ- వనస్థలిపురం / హయత్‌నగర్

హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్ డీర్ పార్కులో మంగళవారం కార్తీక మాస వనభోజన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, జయ చంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కమలా సుధీర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో జరిగిన అభివృద్ధిని చూసి, కారు గుర్తుకు ఓటేసి, తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మలక్‌పేట్ కాంగ్రెస్‌దే : షేక్ అక్బర్



నవతెలంగాణ - ఎల్బీనగర్

మలక్‌పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీదే అని మలక్‌పేట్ అభ్యర్థి షేక్ అక్బర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం మలక్‌పేట్‌లో నిర్వహించిన ప్రచారం లో ఆయన మాట్లాడారు. తెలంగా ణలో ఎంఐఎం, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని అన్నారు. ఇన్నాళ్లు ఎంఐ ఎం పార్టీని ఆదరించారు, 15 ఏళ్లైనా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. ఎంఐఎం పార్టీ తమ సొంత వారికే సంక్షేమ పథకాలను అందించింది, అసలైన లబ్దిదారు లను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం ఆజంపురా డివిజన్‌లోని ముస్లీం మెటర్నటీ హాస్పిటల్ లైన్, కట్టెల మండి, ఉస్మాన్‌పురా, ఉప్పర్ బస్తీ తదితర కాలనీలలో పాదయాత్ర నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాహుల్ సింగ్, నాయకులు కిషన్‌సింగ్, అలీఖాన్, బాల్‌రాజ్, సాగర్, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాల నిధిని కాపాడేది కాంగ్రెస్సే..

- మెట్రో రైలులో మధు యాష్కీ గౌడ్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ - ఎల్బీనగర్

భవిష్యత్ తరాల నిధిని కాపాడేది కాంగ్రెస్ పార్టీయే అని ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మధు యాష్కీ గౌడ్ మెట్రో రైలులో ప్రయాణం చేస్తూ..వినూత్నంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్రో ప్రాజెక్టు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రారంభించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన రెండేళ్లకే ప్రమాద దశకు చేరిందని, అక్కడ అవినీతి జరిగిందని ఆరోపించారు. జవహర్ లాల్ నెహ్రూ హయాంలో కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇప్పటికీ చెక్కుచెదరలేదన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి, ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.

క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్టు

నవతెలంగాణ- సంతోష్‌నగర్

క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు నిర్వాహకులను దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్, ఐఎస్ సదన్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చంపాపేటలో నివసిస్తున్న ప్రధాన నిందితుడు (బుకీ).. మియాపూర్‌కు చెందిన ప్రసాద్ నిర్వహిస్తున్న వెబ్ యాప్ 'ఎంపి కింగ్, గో ఎక్సేంజ్' అనే యాప్‌ల ద్వారా బెట్టింగ్‌లు జరుపుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్, ఐఎస్‌సదన్ పోలీసులు దాడి చేసి, నిర్వాహకులు ముగ్గురిలో యశ్వంత్, ప్రవీణ్ కుమార్‌లను అరెస్టు చేశారు. మూడో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, బెట్టింగ్ నిర్వాహకుల నుంచి 79వేల నగదు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏసీబీకి చిక్కిన మైనార్టీ స్కూల్ ఏఓ

నవతెలంగాణ - హయత్ నగర్

ఓ కాంట్రాక్టర్ నుండి లంచం డిమాండ్ చేసిన మైనార్టీ స్కూల్ ఏఓను ఏసీబీ అధికారులు పట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోల్ డివిజన్ బండ్లగూడలో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో తనకు రావాల్సిన రూ.75000 బిల్లును విడుదల చేయాలని కాంట్రాక్టర్ వెంకటా చారి..అదే పాఠశాల ఏఓగా ఉన్న అరుణను కోరారు. బిల్లును విడుదల చేయాలంటే తనకు రూ.25000 లంచం ఇవ్వాలని ఏఓ డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏఓ బ్యాంక్ ఖాతాలో డబ్బులు వేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవం

నవతెలంగాణ - హయత్ నగర్

హయత్ నగర్ -2 డిపో మేనేజర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎన్జీవోస్ కాలనీ యందు మంగళవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉత్సాహంతో అవార్డులు తీసుకోవడానికి పోటీ పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కటిక రెడ్డి
అరవింద్ రెడ్డి ఇంట్లో సోదాలు



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి, వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డిలు సోమవారం అర్ధరాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు తమ బృందాలతో బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి ఇంట్లో సోదాలు నిర్వహించారు. అదే టైంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా.. కోటీ 44 లక్షల హవాలా డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కటిక రెడ్డి అరవింద్ రెడ్డి ఇంట్లో పోలీసులకు ఎలాంటి నగదు, మద్యం లభించకపోవడంతో వెనుదిరిగారు. డబ్బు, మందుతో ఓటర్లను మైమరిపించే పరిస్థితి అధికార పార్టీకి లేదని బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఆందోళనకు దిగారు. విశ్వసనీయ సమాచారం మేరకే సోదాలు చేసినట్లు పోలీసులు కార్యకర్తలకు తెలియజేశారు.

పట్టుబడిన రూ.కోటీ 44 లక్షలు

కర్ణాటకకు చెందిన కారు నెంబర్

నవతెలంగాణ - వనస్థలిపురం

పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఓ కారులో రూ.కోటీ 44 లక్షలు పట్టుబడ్డాయి. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...రాజస్థాన్ జలోర్ జిల్లాకు చెందిన కీర్తి కుమార్, నాంపల్లి హౌసింగ్ సొసైటీలో ఉంటున్నాడు. సోమవారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు సీఐ జలంధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ మాధవరెడ్డి తమ బృందంతో చింతలకుంట ఇంజనీర్స్ కాలనీ, వాసవి ఎంక్లేవ్ గేట్ నెంబర్ 2 వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అటుగా వస్తున్న కే ఏ 04 ఎం టీ 4299 నెంబర్ గల టయోటా కారును ఆపి, తనిఖీ చేస్తుండగా డ్రైవర్ పక్కన ఉన్న సీటు కింద ప్రత్యేకమైన క్యాబిన్ అరేంజ్ చేసి ఉంది.



దాంట్లో డబ్బు ఉన్నట్లు గ్రహించిన పోలీసులు..వెంటనే ఆ కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సమాచారం అందుకున్న ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి అక్కడకు చేరుకున్నారు. వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేసి, రూ.కోటీ నలభై నాలుగు లక్షలను వెలికి తీశారు. ఈ నగదుకు సంబంధించిన కనీస ధ్రువీకరణ పత్రాలు లేవు. దీంతో ఆ నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

మైనర్లు వాహనాలు నడపరాదు అది చట్టరీత్యా నేరం

- ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి.శంకర్ రాజు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

18 సంవత్సరాలలోపు (మైనర్లు) పిల్ల లు వాహనాలు నడపరాదని, అది చట్టరీత్యా నేరమని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి.శంకర్ రాజు హెచ్చ రించారు. హీరో మోటార్స్ ఆధ్వర్యంలో మంగళవారం నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు, సిబ్బందికి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మైనర్ బాల, బాలికలు వాహనాలు నడిపితే వాహనం యాజమానిపై రూ.25 వేల జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష, వాహన రిజిస్ట్రేషన్ ఏడాది పాటు రద్దు చేయబడుతుందని, పై చదువులకు పాస్ పోర్ట్, వీసా జారీ కాదని ఆయన హెచ్చరించారు. పలువురు పోలీస్ అధికారులు,సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ సునీత పాల్గొన్నారు.

వైవిధ్య భరిత రచనలు బ్రహ్మానందరావు ప్రత్యేకత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వైవిధ్య భరిత రచనలు డాక్టర్ మాది రాజు బ్రహ్మానందరావు ప్రత్యేకత అని 'వింటూ ఉంటే చెబుతూ ఉంటా' గ్రంధావిష్కరణ కార్యక్రమం మంగళ వారం వక్తలు అన్నారు. నవ్య సాహితీ సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషా నిలయంలో ప్రముఖ కవి, డాక్టర్ మాదిరాజు బ్రహ్మానంద రావు రచించిన 'వింటూ ఉంటే చెబుతూ ఉంటా' గ్రంధావిష్కరణ కార్యక్రమం మంగళ వారం జరిగింది. ప్రముఖ కవి ఆచార్య ఫణీంద్ర అధ్య క్షతన జరిగిన కార్యక్రమానికి తెలుగు అకాడమీ పూర్వ అధ్యక్షులు ప్రొఫెసర్ కొంకయాదగిరి, ప్రముఖ సంస్కృతాంధ్ర పండితులు డాక్టర్ ఎస్. నరసయ్య అతిథులుగా హాజరై గ్రంధాన్ని ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ సమకాలీన లోకరీతులను వివరిస్తూ, కాలానుగుణ సందేశాలను ప్రవచిస్తూ, విలక్షణమైన శైలిలో 'వింటూ ఉంటే చెబుతూ ఉంటా' గ్రంధాన్ని రచించిన డాక్టర్ బ్రహ్మానందరావు అభినందనీయులని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆధ్వర్యంలో గ్రంధ రచయిత బ్రహ్మానందరావు దంపతులను సత్కరించారు. సమితి కార్యదర్శి ఎం. లక్ష్మీమానస, టి.రామ్మోహనరావు, టి.మురళీధర్‌గౌడ్, సమితి సమన్వయకర్త బి. విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జానపద కళలకు ఖజానా తెలంగాణ



నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణా జానపద కళలకు ఖజానా అనీ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని వైవిధ్య ప్రక్రియలు ఇక్కడే వున్నాయని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ పేర్కొన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో స్పందన ఆర్ట్స్ నిర్వహణలో తెలంగాణ జానపద మణిహారం పేరిట కళా జాతర జరిగింది. పానుగంటి వెంకటేష్,డాక్టర్ మీనాక్షి పద్మనాభన్,గణేష్, దేవకితార అలోక్‌రంజన్ తదితర బృందాలు కళా ప్రదర్శనలో పాలు పంచుకున్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొని జానపద కళాకారుడు శ్రీకాంత్‌గౌడ్‌ను సత్కరించి మాట్లాడారు. జాతిఉనికి ఆ ప్రాంత భాషా, ఆచార వ్యవహారాలతోపాటు కళలపై ఆధారపడి వుం టుందన్నారు. తరతరాలుగా వస్తున్న జానపద కళా సంప్రదాయాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆ కృషి చేస్తున్న వారిలో శ్రీకాంత్ ఒకరు అని అభినందించారు. భారత్ వరల్డ్ రికార్డ్ అధ్యక్షుడు కె.వీ.రమణారావు అధ్యక్షత వహించగా నటుడు రాంకీ, బాలకృష్ణ గురుస్వామిదైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కృషి

రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్



నవతెలంగాణ - ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేం దుకు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యు లు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నా రు. తెలంగాణ రజక దోబీ అభి వృద్ధి సంస్థ గ్రేటర్ హైదరాబాద్ రజక ప్రతినిధుల సదస్సు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగింది. రజక దోబీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ నర్సింహా అధ్యక్షత వహించిన ఈ సదస్సుకు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, మాజీ మంత్రి సి. కృష్ణయాదవ్, సంస్థ జాతీయ అధ్యక్షులు మోహన్‌రావు, ఉపాధ్యక్షులు పార్వతీ దేవి, కార్యదర్శి నమ్మన్న రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. చాకలి ఐలమ్మ, రజక అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు దివంగత అంజయ్యల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మెన్ నర్సింహా మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, సీనియర్ నాయకులు చంద్రమోహన్, సుధాకర్, గాంధీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ లక్ష్మణ్ను రజకులు ఘనంగా సత్కరించారు.

బీఆర్ఎస్ బోగస్ మాటలు నమ్మొద్దు

- బీఆర్ఎస్ ను బొంద పెట్టే రోజులు వచ్చాయి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

గత 9 సంవత్సరాల కాలంలో యువత, నిరుద్యోగులను బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో మోసం చేసిందని, వారి జీవితాలతో ఆటలాడిందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్రలు ఆరోపించారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందలాది మంది నిరుద్యోగుల ఆత్మ హత్యలకు కారణమైన బీఆర్ఎస్ ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి కేటీఆర్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరుగుతున్న ప్రచార కార్యక్రమాల్లో తాము అధికారంలోకి వస్తే టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఉద్యోగాల భర్తీని వేగవంతం చేసామని, గ్రూప్-2 పోస్టుల సంఖ్యను పెంచుతామని, ఉద్యోగాలకై నిరుద్యోగులు చేసిన పోరాటం సందర్భంగా నమోదు అయిన కేసులను ఎత్తివేస్తామనే ప్రగల్భాలు మాట్లాడుతూ, మరోమారు యువతను మోసం చేయడానికి కుయుక్తులు పన్నుతున్నాడన్నారు. ఈ బోగస్ మాటలను నమ్మొద్దని, ఇన్ని సంవత్సరాలలో ఎందుకు ఈ అంశాల పట్ల సానుకూల వైఖరి కనబర్చలేదో సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. ఇప్పటి వరకు మోసపోయింది చాలని, ఇక ఓటు అనే తిరుగుబాటు ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చ వలసిన సమయం వచ్చిందన్నారు.కేసీఆర్ పాలనంతా అవినీతిమయంగా మారిందని, యువత భవి ష్యత్ను అంధకారంలోకి నెట్టివేశారన్నారు. యువతపై చిత్తశుద్ధి లేని బీఆర్ఎస్‌ను రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత, విద్యార్థులు, మహిళలు, కర్షకులు, కార్మికులు ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని, సుస్థిర పాలన అందించే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయడానికి సంసిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓటు అనే ఆయుధంతో ఓడించాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, టి.సత్య ప్రసాద్‌లు పాల్గొన్నారు.

బీజేపీకు పలువురు నాయకులు రాజీనామా

బీజేపీకు కొలను పద్మజ రాజీనామా



నవతెలంగాణ - ముషీరాబాద్

బీజేపీ మహిళా మోర్చా మహం కాళి జిల్లా ఉపాధ్యక్షురాలు కొలను ప ద్మజ బీజేపీ పార్టీ సభ్యత్వానికి రాజీ నామా చేశారు. మంగళవారం ముషీ రాబాద్ లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొలను పద్మజ మాట్లాడుతూ. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగి పోయామని తెలిపారు. మాది తెలంగాణ ఉద్యమ కుటుంబమని రాష్ట్ర సాధనకు అలుపెరుగని పోరాటం చేశామని తెలిపారు. నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణలో కుటుంబ పాలనలో బంది అయి పోయిందని అన్నారు. అటువంటి బీఆర్ఎస్ కు బీజేపీ కోవర్టుగా వ్యవహరిస్తుందన్నారు. ప్రధాని మోదీ గల్లీలీడర్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించాల్సిన ప్రధాని కనీసం అటువైపుగా మాట్లాడకపోవడం ఆవేదన కలిగించిందన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే బిజెపికి దళితులు గుర్తుకు వస్తార అని ప్రశ్నించారు. తెలంగాణలో బిజెపి అట్టడుగు స్థానానికి పరిమితం అయిందని తెలిపారు.

బీజేపీకి రాజీనామా చేసిన ఆర్.కె.శ్రీనివాస్ ముదిరాజ్



ముషీరాబాద్ నియోజకవర్గం దోమ లగూడకు చెందిన సీనియర్ నాయకుడు ఆర్.కె.శ్రీనివాస్ ముదిరాజ్ బీజేపీకి, ఆ పార్టీ నగర కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయను మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం గంగపుత్రులకే టిక్కెట్టు ఇస్తే మా పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ముది రాజ్‌లను ఓటు బ్యాంక్‌గా వాడుకుంటు న్నా రని ధ్వజమెత్తారు. ముషీరాబాద్ నియోజవర్గం ముదిరాజ్ సంఘం సైతం ఈ టికెట్ విషయంలో చాలా సీరియస్‌గా ఉందన్నారు. టికెట్ ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు కూడా చేశానని, తన ఆశలపై నీళ్ళుచల్లారని ఆర్.కె.శ్రీనివాస్ ముదిరాజ్ ఆవేదనను వ్యక్తం చేశారు. ఏ పార్టీలో చేరేదనేది త్వరలో ప్రకటిస్తానని తెలిపారు.

అవినీతిపై రాజీ పడడం వల్ల బీజేపీకి దూరమైన బీసీలు

ఎర్ర సత్యనారాయణ



నవతెలంగాణ-ముషీరాబాద్

కేసీఆర్ కుటుంబ సభ్యుల అవినీతిపై అకస్మా త్తుగా పోరా టం ఆపి రాజీ పడడం వల్ల బీసీలు బీజేపీకి దూరమ య్యా రని బీసీ సంక్షేమ సం ఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్య నారాయణ తెలిపారు. ఈ మేరకు మంగళ వారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎర్ర సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ బీసీ ముఖ్యమంత్రి అని ప్రకటించగానే 9 సంవత్సరాల బీజేపీ పాలనపై స్పష్టమైన మనోభావంతో ఉన్న బీసీలు బీజేపీ వ్యతిరేక విధా నాలకు విరుద్ధంగా పనిచేయాలా అని ప్రశ్నించారన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యుల అవినీతిపై అక స్మాత్తుగా పోరాటం ఆపి రాజీ పడడం వల్ల బీసీలు బీజేపీకి దూరమయ్యారని తెలిపారు. చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ అంశం మహిళా బిల్లు శీతాకాల సమావేశాల్లో పెడతామని బీజేపీ ప్రకటిస్తే భవిష్యత్తులో మద్దతు తెలుపుతామని 10-13 సీట్ల సమర్థతతో బీసీ సీఎం సాధ్యం అనుకునే దృష్టితో బీసీలు లేరని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, పి. సుధాకర్ ముదిరాజ్, వేముల రామకృష్ణ, టి రాజ్ కుమార్, నిమ్మల వీరన్న, హేమంత్, పాల్గొన్నారు.

18

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపిద్దాం..

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి ఎన్నికల ప్రచారాన్ని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వినాయక్ నగర్, సాయి నగర్, చెరబండరాజు నగర్, కళ్యాణి నగర్, రాజు కాలనీ మస్జీద్ గల్లీలలో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. డివిజన్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయ వలసిందిగా అభ్యర్థించారు. ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి మాధవరం లక్ష్మీబాయి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని, అలాగే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మించి బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని ప్రజలకు వివరించి. బీఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కట్టాలని, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ గత తొమ్మిదిన్నరేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మూడోసారి బీఆర్ఎస్ ను గెలిపిస్తే ప్రజలకు ఏమి చేయబోతున్నామో కూడా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, బస్తీ కాలనీల అసోసియేషన్ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మనోహర్ సింగ్

నవతెలంగాణ - ముషీరాబాద్

తెలంగాణ ఉద్యమకారుడు, ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మనోహర్‌సింగ్ మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. అడిక్‌మెట్ డివిజన్ రాం నగర్ గుండు వద్ద జరిగిన సభలో మనోహర్ సింగ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ హాజరై మనోహర్ సింగ్‌తో పాటు ఆయన అనుచరులకు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో కెసిఆర్ పాలన నచ్చక, ముషీరాబాద్‌లో ముఠా గోపాల్ వైఖరి నచ్చక ఆ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చాలా మంది ముఖ్య నాయకులు చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని నమ్మి ముషీరాబాద్ నియోజకవర్గంకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి వస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని అనడానికి ఇదే నిదర్శనమన్నారు. తప్పకుండా ముషీరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురబోతుందని జోష్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ నాయకుడు మనోహర్ సింగ్ మాట్లాడుతూ ముషీరాబాద్ ఎమ్మెల్యే గోపాల్ ఒంటెద్దు పోకడ నచ్చక కాంగ్రెస్‌లో చేరానన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్సారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు తెలంగాణ ముస్లీం ఆర్గనైజేషన్ జేఏసీ మద్దతు

నవతెలంగాణ-బంజారా హిల్స్



ముస్లీం డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మినహా అన్ని పార్టీలు తమను మోసం చేశాయని ఒక్క కాంగ్రెస్ మాత్రమే కమిటీని ఏర్పాటు చేసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ జేఏసీ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ సలీం పాషా మాట్లాడారు. గత ఐదు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 17 ముస్లీం డిక్లరేషన్ సంకల్ప సభలను తాము ఏర్పాటు చేశామని బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలను పెడచెవిన పెట్టిందని, మతోన్మాద బీజేపీ పార్టీతో బీఆర్ఎస్ పార్టీ మైత్రీని ముస్లీంలు పసిగట్టారనీ మైనార్టీ డిక్లరేషన్‌లో ముస్లీం జేఏసీ ప్రతిపాదిత ఎనిమిది ప్రధాన డిమాండ్లను పొందు పరిచినట్లు, మైనార్టీ సబ్ ప్లాన్ విషయంలో కూడా సానుకూలంగా స్పందించిందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లీంలు అందరు కాంగ్రెస్ కు ఓటు వేయాలని ముస్లీం ఆర్గనైజేషన్ జేఏసీ పిలుపునిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సై, బాబా, ప్రొఫెసర్ మహమ్మద్ అన్సారీ, జీనత్ ఫర్ అజ్మీ, యూనస్ పర్వేజ్, నవాజ్, హనీఫ్, అహ్మద్ ఖాన్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



మహంకాళి దేవాలయం వద్ద రోడ్డు షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
నవతెలంగాణ-బేగంపేట

బీఆర్ఎస్‌తోనే సమస్యల పరిష్కారం

ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్

నవతెలంగాణ-బంజారా హిల్స్



ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వారికున్న సమస్యలు పరిష్కరించడానికి ఉదయం ఆరు గంటలకే ముఖాముఖీ సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల ప్రచార నేపథ్యంలో భాగంగా జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని జవహర్, దుర్గ భవానీ, ఇందిరా నగర్ కాలనీల్లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా మహిళలు స్థానికులు వారికున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధాన సమస్యలు నీటి ఎద్దడి చిన్నపాటి వర్షానికి భారీగా వరద నీరు ప్రవహించడం రోడ్ల మరమ్మత్తులు సరిగ్గా చేపట్టకపోవడం వ్యర్థాల తరలింపు ప్రక్రియ సక్రమంగా లేకపోవడం 59 జీవో వలన జవహర్ నగర్ కాలనీ నివాసాల వారు నష్టపోతారని తెలియజేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మహిళలు తమకున్న పింఛన్, నూతన రేషన్ కార్డులు గతంలో అప్లై చేసుకున్న రేషన్ కార్డుల సమస్యలు, ఓ వృద్ధ దంపతులు ఒంటరిగా ఉంటున్న వారు తమకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందడం లేదని ఆవే దన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో భోజిరెడ్డి, రుకుమా యాదవ్, శంకర్, స్వామి గౌడ్, కిరణ్, మల్లేష్ యాదవ్, విష్ణు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ జూబ్లీహిల్స్ డివిజన్ దుర్గా భవాని నగర్‌లో బంజారా మహిళ సమస్యలకు తన పూర్తి సహకారం ఉంటుందని కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడితే అన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు అందిస్తామని తెలియజేయడంతో వారందరూ సందడిగా బంజారా



పాటలతో ఆయనతో కలిసి నృత్యాలు చేశారు.

ఖైరతాబాద్ నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయం



▶ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎన్టీఆర్ ఘాట్ వద్ద టీడీపీ స్వర్గస ప్రజా సేవకుడైన జనార్ధన్ రెడ్డి తనయ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రెడ్డికి పూర్తి మద్దతునిస్తూ మాజీ సీఎం నందమూరి తారక రామారావు సమాధికి నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గం టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులు, గత మునిసిపల్ ఎన్నికల్లో టీడీపీ తరపున కార్పొరేటర్లుగా పోటీ చేసిన నాయకులు బాలాజీ గోస్వామి, పి.వంశీకృష్ణ, నల్లెల కిషోర్, ప్రవీణ్, నరసింహ, శ్రీనివాస్ నాయీ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ సాక్షిగా కాంగ్రెస్‌కు, దివంగత మాజీ సీఎల్పీ నేత పి. జనార్ధన్‌రెడ్డి కుమార్తె విజయరెడ్డి గెలుపునకు కృషి చేస్తామని ప్రకటించారు. విజయరెడ్డిని ఎన్నికల్లో గెలిపిస్తామని ఎన్టీఆర్, పీజేఆర్‌ల వల్లే ఆమె మంచి పేరు తెచ్చుకోవాలని బాలాజీ గోస్వామి కోరారు. ఈసందర్భం గా విజయరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో టీడీపీ వర్గాల మద్దతు తమకెంతో కీలకమని, ఎన్టీఆర్, పీజేఆర్‌లు ప్రజల కోసం శ్రమించారని, వారి అడుగుజాడల్లో నడుస్తున్న తనకు టీడీపీ శ్రేణుల మద్దతు ఎంతో ఉపకరిస్తుందన్నారు. అందరిని కలుపుకు పోతూ టీడీపీ నాయకుల సూచనల మేరకు ప్రజల్లోకి వెళ్తామ ని, ఖైరతాబాద్ నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. అంతకు ముందు వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని షౌకత్ నగర్, దేవరకొండ బస్తీ, ధోబి ఘాట్ లో స్థానిక ఓటర్లను కలిసి తనకు ఓటు వేసి ఖైరతా బాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని, తన తండ్రి పిజెఆర్ లాగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని ఆరో గ్యానికిలను ప్రజలకు వివరిస్తూ అందరి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని గతంలో మీరు పార్టీలకు అవకాశం ఇచ్చి ఈ ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ ంలోని మాజీ కార్పొరేటర్లు,పలు డివిజన్ల అధ్యక్షు లు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 62,020	▲	380
22 క్యారెట్లు	- 56,850	▲	350
కిలో వెండి	- 79,400	▲	400



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 82
రిటైల్ (లైవ్)	రూ. 104
స్కిన్‌తో	రూ. 151
స్కిన్‌లెస్	రూ. 172

బిజినెస్



అనావృష్టిలోనూ మెరుగైన పంట దిగుబడి

- మరింత సమర్థవంతంగా బయోఫ్యాక్టర్ 'బెలోమ్'
- సిఇఒ ఎల్ఎన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ : జీవ ఎరువులు, ప్రాణాధార పోషకాల తయారీ కంపెనీ బయోఫ్యాక్టర్ పరిశోధనలో మరో ముందడుగు వేసినట్లు ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఈ సంస్థ అనావృష్టి, అతివృష్టిలోనూ మెరుగైన పంట దిగుబడి కోసం అత్యంత సమర్థవంతంగా పనిచేసే "బెలోమ్"ను ఆవిష్కరించినట్లు తెలిపింది. దీని ఫోలియర్ న్యూట్రిమేషన్ సాంకేతికతకు మరింత సామర్థ్యాన్ని జోడించినట్లు వెల్లడించింది. ప్రపంచంలో తొలిసారిగా మెటబోలైట్ అసిస్టెడ్ మైక్రాన్ సైజ్డ్ (ఎంఎఎంఎస్) న్యూట్రిమేషన్ తయారు చేసి ఇప్పటికే విజయవంతంగా విక్రయిస్తోన్నామని బయోఫ్యాక్టర్ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్న బయోఫ్యాక్ ఇన్‌పుట్స్ ఫౌండర్, సిఇఒ ఎల్ఎన్ రెడ్డి వెల్లడించారు. ఆధునీకరించిన బెలోమ్ ఉత్పాదనపై దేశవ్యాప్తంగా సాగించిన పరిశోధనలలో అద్భుత ఫలితాలు వచ్చాయన్నారు. మొక్కకు కావలసిన 13 రకాలైన ప్రాణాధార పోషకాలు ఎంఎఎంఎస్ విధానంలో ప్రత్యేకించి తయారు చేశామని తెలిపారు. 'బెలోమ్' ఉత్పాదనను ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్షకు పైచిలుకు రైతులు వినియోగిస్తున్నారని ఎల్ఎన్ రెడ్డి వెల్లడించారు. దేశ వ్యాప్తంగా వివిధ వ్యవసాయ భూముల్లో వరి, మొక్కజొన్న, టమాట, వంకాయలు, బంతి, మిర్చి, పత్తి వంటి పంటలపై పరిశోధనలు జరిపామని చెప్పారు. 650 మంది ఉద్యోగులతో పాటు దేశవ్యాప్తంగా 3,500 పైచిలుకు డీలర్ నెట్‌వర్క్ ఉంది. బయోఫ్యాక్టర్ పరిశోధన, అభివద్ధి విభాగం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్, ఇండస్ట్రియల్ రిసర్చ్‌కు (డిఎస్ఐఆర్) నుంచి ధృవీకరణ ఉందన్నారు. తమకు ప్రోబయాటిక్స్ విభాగంలో 35 ప్రొప్రైటరీ స్ట్రెయిన్స్‌తోపాటు నానో టెక్నాలజీలో ఎనిమిది పేటెంట్లను సొంతం చేసుకున్నామన్నారు.

ఎఐలో 20 లక్షల మందికి అమెజాన్ శిక్షణ



న్యూఢిల్లీ : కృత్రిమ మేధా (ఎఐ)కి వస్తోన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని టెక్ దిగ్గజం అమెజాన్ ఈ విభాగంలో టెకీలకు నైపుణ్య శిక్షణ అందించాలని నిర్ణయించింది. ఎఐ రెడీ ప్రోగ్రాం పేరుతో 2025 నాటికి 20 లక్షల మందికి ఎఐ కోర్సును బోధించాలని నిర్దేశించుకుంది. ఎఐ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, డెవలప్‌మెంట్ సహా ఎనిమిది కోర్సులతో ఎఐ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఆఫర్ చేస్తున్నట్లు పేర్కొంది. భవిష్యత్‌లో అత్యంత నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొంది. ఇప్పటికే 2.1 కోట్ల మంది ఎడబ్ల్యూఎస్ క్లౌడ్ కంప్యూటింగ్ స్కిల్స్‌లో శిక్షణ పొందారని తెలిపింది. ఎఐలో మరో 20 లక్షల మందిని నైపుణ్యవంతులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది.

బైజూస్ ఫెమా నిబంధనల ఉల్లంఘన..!

- ఇడి నోటీసులు జారీ

న్యూఢిల్లీ : ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) నోటీసులు జారీ చేసింది. విదేశీ మారక నిబంధనలు ఉల్లంఘించి రూ.9000 కోట్లు విదేశాలకు తరలించినట్లు ప్రధాన ఆరోపణ. 2011 నుంచి 2023 మధ్య కాలంలో రూ.28వేల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అందుకుందని మీడియా రిపోర్టులు వస్తున్నాయి. అదే సమయంలో విదేశీ పెట్టుబడుల రూపంలో ఇతర దేశాలకు రూ.9,754 కోట్లను బైజూస్ తరలించింది. నిధుల తరలింపులో బైజూస్ వ్యవస్థాపకులు ఫెమా ఉల్లంఘనలకు పాల్పడ్డారని ఆరోపణలు వస్తున్నాయి. కాగా ఈ రిపోర్టులను బైజూస్ ఖండించింది. ఈ అంశమై తమకు ఎలాంటి ఇడి నోటీసులు అందలేదని తెలిపింది.

2024లో భారత్‌లోకి టెస్లా కార్లు

- దిగుమతికి త్వరలో కేంద్రంతో ఒప్పందం

న్యూఢిల్లీ : లగ్జరీ విద్యుత్ కార్ల తయారీదారు టెస్లా కంపెనీ వచ్చే ఏడాది నుంచి భారత్‌లో తమ వాహనాలను విక్రయించడానికి మార్గం సుగమం చేసుకుంటుందని సమాచారం. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంతో ఎలన్ మస్క్‌కు చెందిన టెస్లా ఒప్పందం కుదుర్చుకోవడానికి తుది చర్చలు జరుపుతుంది. త్వరలోనే కేంద్రం, టెస్లా మధ్య ఒప్పందం జరుగొచ్చని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తొలుత భారత్ మార్కెట్లోకి టెస్లా కార్ల దిగుమతికి కేంద్రం అంగీకరించనున్నట్లు సమాచారం. ఆ తర్వాత రెండేళ్లలో ఇక్కడ తయారీ యూనిట్‌ను నెలకొల్పడానికి గడువు ఇస్తున్నట్లు రిపోర్టులు వస్తున్నాయి. తొలుత ఇక్కడ తయారు చేస్తే తప్పా అమ్మకాలకు అవకాశం కల్పించేది లేదని చెప్పిన కేంద్ర ప్రభుత్వం... తుదకు టెస్లా తలొగ్గి షరతులను ఎత్తివేసినట్లు అయ్యింది.

త్రివేండ్రం- కౌలాలంపూర్‌కు డైరెక్ట్ సేవలు

- ఎయిర్ ఆసియా వెల్లడి

కొచ్చి : ప్రముఖ ఎయిర్‌లైన్స్ కంపెనీ ఎయిర్ ఆసియా తన నూతన సర్వీసును కేరళ రాజధాని తిరువనంతపురం లేదా త్రివేండ్రం నుంచి మలేషియాలోని కౌలాలంపూర్‌కు ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కొత్త సర్వీసులు 21 ఫిబ్రవరి 2024న వారానికి నాలుగు సార్లు ఫ్రీక్వెన్సీతో అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఒక వైపు ప్రయాణానికి రూ.4,999 ఆఫర్‌తో అందిస్తున్నట్లు పేర్కొంది.

కాంగ్రెస్‌వైపే టీడీపీ శ్రేణులు !?



స్థానిక పరిస్థితులకనుగుణంగా నేతల అడుగులు

- ఎన్నికల తర్వాతే చంద్రబాబు సమీక్ష

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎంకి పెండ్లి సుబ్బిచావుకొచ్చినట్టు ఉంది తెలంగాణ టీడీపీ పరిస్థితి. రాష్ట్రంలో జరుగుతున్న తాజా అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉండటంతో ఆ పార్టీ మద్దతు ఎవరికనే విషయమై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఆ పార్టీ అధినేత చంద్రబాబుపై ఏపీ సర్కారు కేసుల నేపథ్యంలో తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీకి దూరంగా ఉంది. నిర్ణయాలు చేయడానికి చంద్రబాబు అందుబాటులో లేకపోవడంతో ఈపరిస్థితి తలెత్తిన సంగతి తెలిసిందే. చివరకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న ఆ పార్టీ అధినేతతో సంప్రదించిన తర్వాత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేయడంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆశ్చర్యానికి, ఆందోళనకు లోనయ్యారు. దీంతో మూడు వారాల క్రితం వరకు అధ్యక్షుడిగా కొనసాగిన కాసాని జ్ఞానేశ్వర్ సైతం రాజీనామా చేయడంతో అంతర్గత వ్యవహారాలు గందరగోళంగా మారాయి. ఇప్పుడు ఆ పార్టీకి అధ్యక్షుడు లేకుండానే కొద్ది రోజులుగా కొనసాగుతున్నది. తెలంగాణ ఎన్నికల తర్వాత కొత్త నేతను ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. ఈనెల 28వరకు ఏపీ ఏసీబీ కోర్టు విధించిన ఆంక్షల నేపథ్యంలో రాజకీయ కార్యకలాపాలకు చంద్రబాబు దూరంగా ఉంటున్నారు. అలాగే ఈనెల 30న తెలంగాణలో పోలింగ్ జరగనుంది. ఈపరిస్థితుల్లో రాజకీయ నిర్ణయాలు చేసే పరిస్థితి లేదని ఆ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. కాగా ఎన్నికల తర్వాతే చంద్రబాబు తెలంగాణ నేతలతో భేటి అవుతారని ఆపార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. రాజీనామా చేసి బీఆర్ఎస్‌లోకి వెళ్లిన పాత అధ్యక్షులు టీడీపీకి చెందిన అన్నీ కమిటీలను రద్దుచేసి, కేవలం రాష్ట్ర కమిటీనే నియమించారు. ఇది కూడా కొంత ఇబ్బందులపాల్జేసినట్టు నేతలు చెబుతున్నారు. ఇకపోతే సమిష్టి నిర్ణయాలు కాకుండా ఏకపక్షంగా వ్యవహరించడంతో సమస్యలు ఉత్పన్నమయ్యాయని అంటున్నవారు లేకపోలేదు. ఇదిలావుండగా తాజా అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ మద్దతు ఎవరికనే ప్రశ్న సహజంగానే ముందుకొచ్చింది. అయితే రాష్ట్ర నాయకత్వం వైఖరి మాత్రం అన్నీ పార్టీలకు సమానదూరం పాటించాలనే వైఖరితో ఉంది. అయితే అదే విషయాన్ని అధికారికంగా ప్రకటించకపోవడం గమనార్హం. దీంతో గ్రామ, మండల, లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఉన్న ఆపార్టీ కమిటీలే సొంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు సమాచారం. రాష్ట్రంలో ఆపార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలను గమనిస్తే అత్యధిక జిల్లాల్లో కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపుతున్నట్టుగా కనిపిస్తున్నాయి. ఆ పార్టీ క్యాడర్ ఇటు బీజేపీకి, అటు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా అడుగులేస్తున్నాయి. తెలంగాణ ఎన్నికల్లో ఖమ్మంలో కాంగ్రెస్ నుంచి పోటీచేస్తున్న తుమ్మల నాగేశ్వర్‌రావుకు మద్దతు ప్రకటించారు. అలాగే నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ అభ్యర్థికే జైకొడుతున్నారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ అసెంబ్లీ సీటులో కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్న పీజేఆర్ కూతురు విజయారెడ్డికి మద్దతు ప్రకటించారు. అయితే కొడంగల్‌లో ఆ పార్టీ వ్యవహారం భిన్నంగా ఉంది. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి కాకుండా బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ టీడీపీ నేత పట్నం నరేందర్‌రెడ్డికి సంఘీభావం తెలియజేశారు. సత్తుపల్లిలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యకు మద్దతు ఇస్తున్నారు. ఇలా ఒక్కోచోట ఒక్కోలా కిందిస్థాయి కమిటీలు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అయితే ఎక్కువచోట్ల మాత్రం కాంగ్రెస్ అభ్యర్థులకే టీడీపీ పరోక్షంగా మద్దతు ఇస్తున్నది. కొన్నిచోట్ల నేరుగా ఎన్నికల ప్రచారానికి సైతం జెండాలు పట్టుకుని వెళుతున్నారు. స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకుంటున్నారు. రాష్ట్ర పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్ నుంచిగానీ, ఏపీలోని మంగళగిరిలో ఉన్న జాతీయ కార్యాలయం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు. ప్రస్తుతం చంద్రబాబు తెలంగాణ పార్టీ గురించి ఆలోచించే అవకాశం లేదని సమాచారం. ఎన్నికల తర్వాత తెలంగాణ నేతలతో భేటి జరగనుంది. అప్పుడే కొత్త అధ్యక్షుడి ఎంపిక తదితర అంశాలు ముందుకు రానున్నాయని సమాచారం. పూర్తిస్థాయి సమీక్ష జరిగిన తర్వాతే కొత్తనేతను ఎంపిక చేస్తారనీ, పూర్తిస్థాయి ప్రక్షాళన సైతం జరుగుతుందని ఆ పార్టీ జాతీయ నేత నన్నూరి నర్సిరెడ్డి 'నవతెలంగాణ'తో వ్యాఖ్యానించారు.

13వ షెడ్యూల్ లోని అంశాలపై చర్చ

- కేంద్ర హెూం శాఖ సమీక్షా సమావేశం
- హాజరైన ఏపీ అధికారులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం -2014 లోని అంశాల పురోగతిపై కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ మంగళవారం కీలక భేటీ నిర్వహించింది. ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో కేంద్ర హెూం శాఖ కార్యదర్శి అజయ్ భల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, ఉన్నతాధికారులు శ్రీలక్ష్మి, ప్రేమ చంద్రారెడ్డి, ఎస్-ఎస్ రావత్, యువరాజు హాజరయ్యారు. ముఖ్యంగా షెడ్యూల్ 13 లోని ఉమ్మడి విద్యా సంస్థల విభజన, ఇతర అంశాల పురగోతిపై ఈ భేటీలో చర్చించారు. ఈ సందర్భంగా విభజన చట్టం కారణంగా ఏపీకి జరిగిన నష్టాన్ని ఆ ప్రాంత అధికారులు ప్రస్తావించినట్లు తెలిసింది.

ముఖ్యంగా ప్రత్యేక హెూదా, రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, మెట్రో, విజయవాడ- హైదరాబాద్ మధ్య రాపిడ్ కనెక్టివిటీ, ఏపీ రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం వంటి అంశాలను లేవనెత్తారు. అలాగే అధికార వికేంద్రీకరణలో భాగంగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను కలిపేలా రవాణా వ్యవస్థ అభివృద్ధి, విశాఖ-రాయలసీమకు హైస్పీడ్ రైల్ కారిడార్ వంటి ఇతర విషయాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే ఏపీ అధికారులు మాత్రం ఎటువంటి వివరాలు వెల్లడించలేదు.

కాగా తెలంగాణలో ఎన్నికలు జరుగుతోన్న నేపథ్యంలో విభజన అంశాలకు సంబంధించిన ఈ కీలక భేటీకి తెలంగాణ అధికారులను కేంద్రం పిలిచిందా? లేదా అన్న దానిపై స్పష్టత రాలేదు. దీంతో ఏపీకి చెందిన అధికారులు మాత్రమే ఈ భేటీలో పాల్గొన్నట్లు సమాచారం.

ఏపీ ప్రభుత్వం కోరిన
మధ్యంతర ఉపశమనంపై విచారిస్తాం

సుప్రీంకోర్టు ధర్మాసనం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కృష్ణా నదిపై ఉన్న జల విద్యుత్ కేంద్రాలు కూడా కష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పరిధిలోకి తేవాలంటూ మధ్యంతర ఉపశమనం కోరిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తిపై విచారణ చేపడతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2021లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 34 రద్దు చేయాలని, కృష్ణా నదిపై జల విద్యుత్ కేంద్రాలు కేఆర్ఎంబీ పరిధిలోకి తీసుకురావాలంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన ఇంటర్ లోకేటరీ అప్లికేషన్‌ను మంగళవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్‌ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాధన్ వాదనలు వినిపిస్తూ కృష్ణా ట్రిబ్యునల్‌కు సంబంధించి సుప్రీంకోర్టులో ఉన్న వేరొక పిటిషన్‌కు ఈ పిటిషన్ జత చేసిందని అన్నారు. అయితే ఏపీ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కృష్ణా ట్రిబ్యునల్‌కు సంబంధించిన పిటిషన్‌కి జత చేసిన పిటిషన్ ఇది కాదని, అది వేరొక పిటిషన్ అని అన్నారు. ధర్మాసనం వద్ద ఉన్న కేసు, ఈ పిటిషన్‌లో ఉన్న అంశం వేర్వేరని అన్నారు. దీంతో జస్టిస్ ఓకా జోక్యం చేసుకొని తాము ఏం చేయాలని ఇరు రాష్ట్రాలను అడిగారు. దీనికి స్పందించిన తెలంగాణ తరపు న్యాయవాది సీఎస్ వైద్యనాధన్ ఈ పిటిషన్‌ను ఇప్పటికే ఉన్న పిటిషన్లతో జత చేయాలని, లేకపోతే ఆ పిటిషన్లు విచారించినప్పుడే ఈ పిటిషన్‌ను కూడా విచారించాలని కోరారు. ఆ పిటిషన్లలో ఏం ఉన్నాయో వివరాలు తమకు తెలియదని, కనుక ఆయా వివరాలు ధర్మాసనానికి అందజేయాలని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ఆదేశించారు. అయితే ఏపీ ప్రభుత్వం కోరిన మధ్యంతర ఉపశమనానికి సంబంధించి విచారణ చేపడతామని స్పష్టం చేశారు. తదుపరి విచారణ డిసెంబరు 12కు వాయిదా వేశారు.

సీఎం పదవికి అడ్డుపడతానని...

- గజ్వేల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్

నవతెలంగాణ- గజ్వేల్



కేసీఆర్ కుమారుడు కేటీఆర్‌ను సీఎం చేయకుండా.. తననే సీఎం చేయాలని అడ్డం పడతానని పార్టీ నుంచి బయటకు పంపించారని బీజేపీ గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో మంగళవారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్‌ను సీఎం చేయాలనే ఉద్దేశంతో ఏడాది క్రితమే తనను బయటకు పంపించిన ముఖ్యమంత్రిని ఓడించే వరకు తనకు మనశ్శాంతి ఉండదన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితులను రోడ్డుపైకి తెచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంత్రి హరీశ్‌రావు అహంకారాన్ని అణిచివేయాలంటే గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడించాలన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతం చేయాలంటే.. కేసీఆర్ పతనాన్ని గజ్వేల్ నుంచే ప్రారంభించాలని తెలిపారు. నిరుపేదలందరికీ ఇండ్లు కట్టిస్తామన్నారు. భూములు, కోల్పోయిన వారికి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే న్యాయం చేస్తుందన్నారు. తాను గజ్వేల్ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కసారి కూడా గజ్వేల్‌కు రాలేదన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ నిర్వాసితులకు వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, బీజేపీ నియోజకవర్గ ప్రచార సారధి కప్పర రాంప్రసాదరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ టేకులపల్లి రామ్‌రెడ్డి, నాయకులు నందన్ గౌడ్, బండారు మహేష్, మనోహర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ప్రకటనల పట్ల
ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం

- కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎన్నికల సంఘం అనుమతి లేకుండా కాంగ్రెస్ పార్టీని కించపరిచేలా బీఆర్ఎస్ పత్రికా ప్రకటనలు విడుదల చేయడం పట్ల ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ మను సింఘ్వీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి(ఈసీఐ) ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. మంగళవారం నాడిక్కడ అక్బర్ రోడ్ -24 ఏఐసీసీ కార్యాలయంలో సింఘ్వీ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల నియమావళిని బీఆర్ఎస్ ఉల్లంగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం బీఆర్ఎస్ ప్రకటనలపై చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కుంభకోణాలకు పాల్పడింది కేసీఆరే అని మండిపడ్డారు. ప్రత్యర్థి పార్టీలపై తప్పుడు ఆరోపణలు ప్రకటనలు చేయవద్దనే ఈసీ నిబంధనలను బీఆర్ఎస్ పాటించడం లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయం వైపు వెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు.

రష్యా-చైనాల మధ్య నిర్ధాలరీకరణ పూర్తి!

- రష్యా ఉప ప్రధాని



రష్యా-చైనాల మధ్య జరుగుతున్న వాణిజ్యంలో పశ్చిమ దేశాల కరెన్సీ వినియోగం దాదాపుగా నిలిచిపోయింది. ఇరు దేశాల మధ్య లావాదేవీలకు సంబంధించిన చెల్లింపులన్నీ రూబుల్స్, యువాన్‌లలోనే జరుగుతున్నాయని రష్యన్ మొదటి ఉప ప్రధాని ఆండ్రే బెలౌసౌ ప్రకటించాడు. రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలను విధించిన తరువాత రష్యా, చైనాలు తమ వాణిజ్యంలో స్వంత కరెన్సీలను ఉపయోగించటాన్ని వేగవంతం చేశాయి. రష్యా, చైనాల మధ్య ప్రస్తుతం వాణిజ్య లావాదేవీలపై జరుగుతున్న చెల్లింపులలో 95 శాతం ఇరు దేశాల జాతీయ కరెన్సీలలో ఏదో ఒక దేశం కరెన్సీలో జరుగుతున్నాయి. ఇరు దేశాల మధ్య పరస్పర వాణిజ్యం, సహకారం వేగంగా విస్తృతమౌతున్న స్థితిలో రూబుల్, యువాన్‌లలో చెల్లింపులు మరింత పెరిగే అవకాశం ఉంది.

చైనా రాజధాని బీజింగ్‌లో సోమవారం జరిగిన రష్యా-చైనా ఇంటర్ గవర్నమెంటల్ కమిషన్ మీటింగ్‌లో రష్యా ఉప ప్రధాని మాట్లాడుతూ చైనా, రష్యాల మధ్య జరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్యం ఈ సంవత్సరం 200 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకుంటుందని, 2030కల్లా అది 300 బిలియన్లకు చేరుకోవచ్చని అన్నారు. "రష్యా చైనాకు ప్రధాన వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఇరు దేశాలలో పెట్టుబడులు పెట్టటానికి అవకాశాలు విస్తృతమౌతున్నాయి. ఆటోమోటివ్, మైనింగ్, గ్యాస్, కెమికల్, అగ్రి, లాజిస్టిక్స్, ఐటివంటి ప్రాధమ్య రంగాలలో నూతనంగా సంయుక్త పెట్టుబడులు పెడుతున్నారు" అని బెలౌసౌ అన్నారు. రష్యా నుంచి పశ్చిమ దేశాలు నిష్క్రమించటంవల్ల చైనీస్ కంపెనీలు బాగా లాభపడ్డాయి. రష్యాలో చైనా కంపెనీలు వివిధ రంగాలలో తమ పెట్టుబడులను మరింతగా విస్తృతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. చైనాకు రష్యా ప్రధానంగా చమురు, గ్యాస్ వంటి ఇంధన సంబంధిత ఉత్పత్తులను, ఆహార, పారిశ్రామిక ఉత్పత్తులను సరఫరా చేస్తోంది. చైనా రష్యాకు అన్ని రకాల వస్తువులను ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, మొబైల్ ఫోన్లు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, టెక్స్టైల్స్ వంటి ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది.

నిరుద్యోగులపై
కేటీఆర్ వ్యాఖ్యలు గర్హనీయం


మోసం చేసినందుకు యువతకు క్షమాపణ చెప్పాలి : ఏఐవైఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల ప్రచార సభల్లో యువత, నిరుద్యోగులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు గర్హనీయమని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ, కె ధర్మేంద్ర విమర్శించారు. నిరుద్యోగులను మోసం చేసినందుకు కేటీఆర్ ముక్కు నేలకు రాసి, క్షమాపణ చెప్పాలని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తొమ్మిదేండ్ల కాలంలో యువతను, నిరుద్యోగులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందనీ, వారి జీవితాలతో ఆటలాడిందని తెలిపారు. వందలాది మంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీ బోర్డ్‌ను ప్రక్షాళన చేస్తామనీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామనీ, ఉద్యోగాల భర్తీని వేగవంతం చేస్తామనీ, గ్రూప్-2 పోస్టుల సంఖ్యను పెంచుతామనీ, కేసులను ఎత్తేస్తామంటూ ప్రగల్భాలు పలికారని తెలిపారు. ఈ బోగస్ మాటలను నమ్మొద్దనీ, ఇన్నేండ్లలో ఎందుకు ఈ అంశాల పట్ల సానుకూల వైఖరి కనబర్చలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగు లు ఆత్మహత్యలకు తాను నైతిక బాధ్యత వహిస్తానంటూ కేటీఆర్ ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. మాటల గారడీతో యువతను మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు.

దిగజారిన బైడెన్ ప్రజాదరణ

ఎన్‌బీసీ పోల్



తన పదవీకాలంలో జో బైడెన్‌కు ప్రజాదరణ వర్తమానంలో ఉన్నంత తక్కువగా ఎన్నడూ లేదు. ఓటర్లలో సగానికిపైగా ఆయన హమస్-ఇజ్రాయిల్ సమస్యతో వ్యవహరిస్తున్న తీరుపట్ల సంతోషంగా లేరని ఆదివారంనాడు ఎన్‌బీసీ విడుదల చేసిన న్యూస్ పోల్ చెబుతోంది. 2024లో అధ్యక్ష ఎన్నికలు జరగటానికి గల కాల వ్యవధి ఒక సంవత్సరం కూడా లేదు. 57శాతం మంది ఓటర్లు బైడెన్ పాలనను ఆమోదించటానికి తిరస్కరిస్తుండగా కేవలం 40 శాతం మంది ఓటర్లు మాత్రమే అధ్యక్షుడిగా ఆయన నిర్వర్తిస్తున్న కర్తవ్యాలను సమర్థిస్తున్నారని ఎన్‌బీసీ నిర్వహించిన పోల్‌లో తేలింది. సెప్టెంబర్‌లో పోల్చినప్పుడు బైడెన్ కున్న ప్రజాదరణ కేవలం 1 శాతం మాత్రమే తగ్గింది. అయితే 18 నుండి 34 ఏండ్ల మధ్య వయస్సుగల వారి ఆదరణ ఘోరంగా 46 శాతం నుంచి 31 శాతానికి పడిపోయింది.

మరోవైపు బైడెన్ విదేశాంగ విధానాన్ని ఆమోదించే అమెరికన్ల శాతం కేవలం 33 శాతమే. ఇది సెప్టెంబర్‌లో 41 శాతంగా ఉంది. అక్టోబర్ ఆరంభంలో మొదలైన హమస్- ఇజ్రాయిల్ యుద్ధంపట్ల అమెరికా అధ్యక్షుడు వ్యవహరిస్తున్న తీరును కేవలం 34 శాతం మంది మాత్రమే ఆమోదిస్తుండగా 56 శాతం మంది తిరస్కరిస్తున్నారు. 18-34 సంవత్సరాల మధ్య వయస్కులలో 70శాతం మంది పాలస్తీనా సమస్యపట్ల బైడెన్ వ్యవహరిస్తున్న తీరు అత్యంత విచారకంగా ఉందని భావిస్తున్నారు. విదేశాంగ విధానంపట్ల అమెరికన్లు ఇంతగా ప్రభావితం కావటం గతంలో ఎన్నడూ జరగలేదని, అది తమను నిశ్చేష్టులను చేస్తోందని రిపబ్లికన్ పోల్స్టర్ బిల్ మెక్ ఇంటర్ఫ్ ఎన్‌బీసీకి చెప్పాడు.

ఈ నేపథ్యంలో రానున్న అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్‌కు ప్రత్యర్థి అయ్యే అవకాశం ఉందనుకుంటున్న డోనాల్డ్ ట్రంప్ కన్నా బైడెన్ బాగా వెనుబడిపోయాడు. 46శాతం మంది ట్రంప్‌కు మద్దతు ఇస్తుండగా బైడెన్‌కు 44శాతం మంది మాత్రమే తమ మద్దతును ప్రకటించారని ఎన్‌బీసీ పోల్‌లో తేలింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ తీవ్రంగా ఉంటుందనుకుంటున్న ఆరు రాష్ట్రాలలో ఐదు రాష్ట్రాలలో ట్రంప్ కన్నా బైడెన్ వెనుకబడి ఉన్నాడని ఇటీవల న్యూయార్క్ టైమ్స్ చేసిన సర్వేలో తేలింది. గత కొన్ని వారాలుగా హమస్-ఇజ్రాయిల్ ఘర్షణ పట్ల బైడెన్ వ్యవహరిస్తున్న తీరును ప్రజలే కాకుండా ఆయన పాలనలోని కొందరు అధికారులు కూడా తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఒకవైపు ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై యుద్ధ నేరాలకు పాల్పడుతుండగా బైడెన్ తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నాడని 100 మంది దౌత్యవేత్తలు ఒక అంతర్గత మెమోలో విమర్శించారు. ఇంత జరుగుతున్నా ఇజ్రాయిల్‌ను కాల్పుల విరమణ చేయాలని కోరటానికి బైడెన్ సిద్ధంగా లేడు.

ప్లాంట్ హెల్త్ మేనేజ్ మెంట్‌పై అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ-హైదరాబాద్

మొక్కల ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి, దేశంలో పంట దిగుబడిని పెంచడానికి వ్యవసాయానికి సంబంధించిన ఆవిష్కరణలు, స్థిరమైన విధానం కీలకమని నిపుణులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్లో ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ 2023పై జరిగిన సదస్సులో తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఏపీసీ, వీసీ ఎం.రఘునందన్రావు ప్రసంగించారు. మొక్కలు ఆరోగ్య సవాళ్లు, ఆవిష్కరణల ద్వారా పంట ఉత్పత్తిని పెంచడం, పెరుగుతున్న ప్రపంచ జనాభా, వ్యవసాయ యోగ్యమైన భూమి తగ్గుతున్న వాతావరణంలో ప్రస్తుత వ్యవసాయ సవాళ్లను ఎదుర్కోవడానికి తమ ప్రయత్నాలను తీవ్రతరం చేయాలని శాస్త్రీయ సమాజాన్ని కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజెటిఎస్ఎయు)లో ఇటీవల జరిగిన 4 రోజుల సదస్సు ప్రారంభ సమావేశంలో ఎం.రఘునందన్రావు మాట్లాడారు.

డిజిటల్ గవర్నెన్స్‌పై అవగాహన పెరగాలి

- ఆడిట్ వీక్ వారోత్సవాల్లో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిజిటల్ గవర్నెన్స్‌పై మరింత అవగాహన పెరగాల్సిన అవసరముందని పలువురు అభిప్రాయపడ్డారు. ఆడిట్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం డిజిటల్ గవర్నెన్స్ అండ్ సిటీజన్ సెంట్రిసిటీ అనే అంశంపై నిర్వహించిన చర్చావేదికలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర నిమ్జే, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానాలిచ్చారు. అనంతరం హైదరాబాద్ కమర్షియల్ ఆడిట్ డీజీ ఎం.ఎస్.సుబ్రమణ్యన్ వారికి మెమెంటోలను అందజేశారు.